ప్రతి నిత్యం తాజా సమాచారంతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేశిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక




ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి

Publisher&Editor: 9391690609,Office :7893003409

aksharamtsnews@gmail.com https//www.facebook.com/aksharamnewspaper/

www.aksharamtelugudaily.com

# అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

మంగళవారం 14 మే 2024 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 07 సంచిక : 54 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## ఘర్షణలపై ఈసీ సీరియస్

బాధ్యులపై చర్యలకు ఆదేశం..



● 2లో

# ప్రశాంతంగా ఎన్నికలు..

## తుది పోలింగ్ శాతం నేడు వెల్లడిస్తాం : సీఈవో వికాస్‌రాజ్





**హైదరాబాద్, మే 13 (అక్షరం న్యూస్)**

రాష్ట్రంలో ముగిసిన లోక్‌సభ ఎన్నికల్లో 70శాతం వరకు పోలింగ్ నమోదయ్యే అవకాశాలున్నాయని అంచనా వేస్తున్నట్లు సీఈవో వికాస్‌రాజ్ వెల్లడించారు. కానీ తుది పోలింగ్ శాతం మంగళవారం విడులయ్యే అవకాశాలున్నాయని పేర్కొన్నారు. రాత్రి వరకు కూడా కొన్ని పోలంఇగ్ కేంద్రాలలో ఓటర్లు బారులు తీరి ఉన్నారని, పోలింగ్ శాతం సిద్ధం చేసేందుకు సమయం పడుతుందని తెలిపారు. అయితే రాష్ట్రంలో లోక్‌సభ ఎన్నికలకు ప్రజల నుంచి మంచి స్పందన వచ్చిందని ఆయన పేర్కొన్నారు. తుది ఓటింగ్ శాతం ఎంతనే వివరాలను మంగళవారం వెల్లడిస్తామని తెలిపారు. పోలింగ్ సందర్భంగా సోమవారం రాష్ట్రవ్యాప్తంగా పలు కారణాలపై 38 కేసులు నమోదు చేసినట్లుగా తెలిపారు. రాష్ట్రంలో లోక్‌సభ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయని ఆయన స్పష్టం చేశారు. సోమవారం పోలింగ్ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడిన వికాస్‌రాజ్ రాష్ట్రంలో పోలింగ్ శాతం సంతృప్తికరంగా నమోదైందని పేర్కొన్నారు. పోలింగ్ ముగిసిన తర్వాత జీపీఎస్ ట్రాకింగ్ ఉన్న వాహనాల్లోనే ఈవీఎంలు తరలిస్తామన్నారు.

మిగతా 2లో..

## పోలీసుల సేవలకు

# హ్యాట్సాఫ్..

## డీజీపీ రవిగుప్తా..!



**హైదరాబాద్, మే 13 (అక్షరం న్యూస్)**

తెలంగాణలో ఎన్నికలు ప్రశాంతంగా జరగడానికి పోలీసుల విశేషకృషి దాగి ఉందని, ఎన్నికల కోడ్ వచ్చిన నాటి నుంచి.. పోలింగ్ వరకూ ప్రతి ఒక్కరూ చిత్త శుద్ధితో విధులు నిర్వర్తించారని, వారి సేవలకు హ్యాట్సాఫ్ చెబుతున్నట్లు డీజీపీ రవిగుప్తా తెలిపారు. సోమవారం రాష్ట్రవ్యాప్తంగా లోక్‌సభ ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలింగ్ సజావుగా, శాంతియుతంగా జరిగినట్లు డీజీపీ రవిగుప్తా వెల్లడించారు.


మావోయిస్టు ప్రాంతాల్లో రాష్ట్ర పోలీసులు, కేంద్ర బలగాలు విస్తృతంగా నిర్వహించిన తనిఖీల వల్ల ఎలాంటి

మిగతా 2లో..

## పోలింగ్‌కు

# సిటీ దూరం

- మిగిలిన ప్రాంత ఓటర్లలో జోష్
- తెలంగాణలో ప్రశాంతంగా పోలింగ్
- హైదరాబాద్ మినహా అన్ని చోట్ల 60 శాతానికి పైగా పోలింగ్



## ఇండియా కూటమి

# అధికారంలోకి వస్తుంది

- 336 సీట్లలో పోటీ చేస్తే.. 400 సీట్లు ఎట్లా సాధ్యం?
- దేశంలో మోదీ వ్యతిరేక వేవ్ నడుస్తోంది
- ముస్లిం రిజర్వేషన్ల రద్దుపై ఏపీలో కూటమి ఎందుకు చెప్పడం లేదు
- కొడంగల్ లో మీడియాతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి




**హైదరాబాద్, మే 13 (అక్షరం న్యూస్)**

ఇండియా కూటమి అధికారంలోకి రావడం ఖాయమని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కొడంగల్ లో ఆయన మీడియాతో మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ కు 33.5 శాతం ఓట్లు వచ్చాయి.. ఈ ఎన్నికల్లో అంతకు మించి వస్తాయన్నారు. బీజేపీ కూడా ఈ ఎన్నికలు మోదీ పాలనకు రెఫరెండం అని చెబుతోందన్నారు. సెప్టెంబర్ 17, 2025తో మోదీ 75 ఏళ్లు నిండుతాయి. ఏజ్ లిమిట్ అమలు చేస్తే ఎవరు ప్రధాని అనేది బీజేపీ తేల్చుకోవాలన్నారు.

దేశంలో ఇండియా కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేయడం ఖాయమన్నారు. మ్యాజిక్ ఫిగర్ రాకపోతే బీజేపీ, ఎన్డీఏకు దేశంలో మద్దతు ఇవ్వడానికి ఎవరూ సిద్ధంగా లేరన్నారు. బీజేపీ 336 సీట్లలో మాత్రమే పోటీ చేస్తోంది.. 400 సీట్లు ఎట్లా సాధ్యం? అని ప్రశ్నించారు. 13 ఏళు సీఎంగా, 10ఏళ్లు పీఎంగా పని చేసిన మోదీ.. మన రాజ్యాంగాన్ని పూర్తిగా అర్థం చేసుకోలేదన్నారు. దేశంలో మతపరమైన రిజర్వేషన్లు లేవు. సామాజికంగా వెనుకబడిన వారికి మాత్రమే దేశంలో రిజర్వేషన్లు అమలులో ఉన్నాయన్నారు. ముస్లిం రిజర్వేషన్లు రద్దు చేస్తామని ఏపీలో ఎన్డీఏ కూటమి ఎందుకు చెప్పడంలేదని ప్రశ్నించారు. దేశ ప్రజలకు మోదీ మాయమాటలు చెబుతున్నారన్నారు.

ఇండియా కూటమి పేరుతో మేం ప్రజలను ఓట్లు అడుగుతోంటే% మోదీ పేరుతో బీజేపీ ఓట్లు అడుగుతోందన్నారు. ఎవరు నామ్ దార్.. ఎవరు కామ్ దార్ దీన్ని బట్టి తెలుస్తోందన్నారు. ఎవరు అట్టడుగు వర్గాల ప్రజల కోసం పని చేస్తున్నారో చర్చకు సిద్ధమన్నారు.

మిగతా 2లో..

## బీఆర్ఎస్‌కు మంచి ఫలితాలు వస్తాయి : కేటీఆర్



● 2లో

## పోలింగ్ బూత్‌లో వైసీపీ ఎమ్మెల్యేకు చెంపదెబ్బ



● 2లో

## రణరంగంగా తాడిపత్రి

టీడీపీ వర్సెస్ వైసీపీ..పోలీసులపైనా రాళ్ళదాడులు, వాహనాల ధ్వంసం, పెద్దారెడ్డి అరెస్ట్!!



● 2లో

# పోలింగ్‌కు సిటీ దూరం

**హైదరాబాద్, మే 13 (అక్షరం న్యూస్)**

తెలంగాణ వ్యాప్తంగా 17 లోక్‌సభ నియోజకవర్గాల్లో ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా కొనసాగుతోంది. కాగా,, రాష్ట్రంలోని మొత్తం 3.32 కోట్ల మంది ఓటర్ల కోసం 35,809 పోలింగ్ కేంద్రాల్లో 1,09,941 బ్యాలెట్ యూనిట్లు, 50,135 వీవీప్యాట్‌లు, 44,906 కంట్రోల్ యూనిట్లు ఏర్పాటు చేసారు.. 17 లోక్‌సభ నియోజకవర్గాల్లో 50 మంది మహిళలు సహా మొత్తం 625మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. నక్సల్స్ ప్రభావిత ప్రాంతాలైన ఆసిఫాబాద్, సిర్పూర్, చెన్నూరు, బెల్లంపల్లి, మంచిర్యాల, మంథని, భూపాలపల్లి, ములుగు,భద్రాచలం, పినపాక, ఇల్లందు, అశ్వరావుపేట, కొత్తగూడెం అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో పోలింగ్ నాలుగు గంటలకే ముగిసిది. మిగిలిన 106 నియోజకవర్గాల్లో సాయంత్రం 6 గంటల వరకు కొనసాగనుంది. అలాగే సికింద్రాబాద్ కంటోన్మెంట్ అసెంబ్లీకి ఉప ఎన్నిక పోలింగ్ కొనసాగుతున్నది

హైదరాబాద్‌లో ఓటర్లు దూరం దూరం

ఇక అయిదు గంటల వరకు అందిన సమాచారం ప్రకారం పోలింగ్ శాతం వివిధ జిల్లాలలో పోలింగ్ సరళి చూసినట్లయితే ఎప్పటిలానే హైదరాబాద్, మల్కాజీగిరి , సికింద్రాబాద్ ప్రజలు ఓటింగ్ కు దూరంగానే ఉన్నారు..కనీసం 40శాతం మంది ఓటర్లు కూడా పోలింగ్ కేంద్రాల వైపు చూడలేదు.ఇక మిగిలిన 14లోక్ సభ స్థానాలలో 60 శాతం ఓటింగ్ నమోదు కావడం విశేషం..

సాయంత్రం అయిదు గంటల వరకు ఆదిలాబాద్ పార్లమెంట్ పరిధిలో 69.81 శాతం, నాగర్‌కర్నూల్ పరిధిలో 66.53 శాతం, జహీరాబాద్ పరిధిలో 71.91 శాతం, భువనగిరిలో 72.34, చేవెళ్లలో 53.15 శాతం, హైదరాబాద్‌లో 39.17 శాతం, కరీంనగర్‌లో 67.67 శాతం, ఖమ్మంలో 70.76 శాతం, మహబూబాబాద్‌లో 61.00, మహబూబ్‌నగర్‌లో 68.60 శాతం, మెదక్‌లో 71.33 శాతం, మల్కాజ్‌గిరి పరిధిలో 46.27 శాతం, నల్లగొండలో 70.36 శాతం, నిజామాబాద్‌లో 67.96 శాతం, పెద్దపల్లిలో 63.86 శాతం, సికింద్రాబాద్‌లో 42.48, వరంగల్ పరిధిలో 64.08 శాతం పోలింగ్ నమోదైంది.

# రణరంగంగా తాడిపత్రి

**తాడిపత్రి, మే 13 (అక్షరం న్యూస్)**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్నికల పోలింగ్ సందర్భంగా ఉద్రిక్తతలు చోటు చేసుకుంటున్నాయి. సార్వత్రిక ఎన్నికల సందర్భంగా రాయలసీమలోని అత్యంత సమస్యాత్మక ప్రాంతమైన తాడిపత్రిలో ఉద్రిక్త వాతావరణం చోటు చేసుకుంది. ఓవైపు పోలింగ్ కొనసాగుతున్న వేళ తాడిపత్రి రణరంగంగా మారింది. వైసిపి టిడిపి కార్యకర్తల మధ్య ఘర్షణ చిలికి చిలికి గాలివాన అయ్యింది. ఎన్నికల వార్ రూమ్ లో చంద్రబాబు – సీరియస్..!! తాడిపత్రి పోలింగ్ బూత్ వద్ద పెద్దారెడ్డి వర్సెస్ జేసీ ప్రభాకర్ రెడ్డి పోలింగ్ ప్రారంభమైన తర్వాత రిగ్గింగ్ చేస్తున్నారని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ టిడిపి వర్గాలు పోటాపోటీగా ఆందోళనలకు దిగాయి. ఓం శాంతినగర్ కాలనీలో ఏర్పాటుచేసిన పోలింగ్ బూతు వద్ద ఘర్షణ చోటుచేసుకోవటంతో ఎమ్మెల్యే తనయుడు హర్షవర్ధన్ రెడ్డి పోలింగ్ బూత్ వద్దకు చేరుకున్నారు. అనంతరం టిడిపి అభ్యర్థి జేసీ అస్మిత్ రెడ్డి , జేసీ ప్రభాకర్ రెడ్డి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ఒకరి తర్వాత ఒకరు పోలింగ్ బూత్ వద్దకు చేరుకున్నారు

రాళ్ళ దాడి...

తాడిపత్రిలో ఉద్రిక్తత టిడిపి అభ్యర్థి వైసీపీ అభ్యర్థి ఇరువురు ఒకరికొకరు ఎదురుపడటంతో ఇరు వర్గాలు కేకలు వేసుకుంటూ ఒకరిపై ఒకరు రాళ్ల దాడులకు పాల్పడ్డారు. దీంతో ఒక్కసారిగా తాడిపత్రిలో ఉద్రిక్త వాతావరణం చోటు చేసుకుంది. అంతే కాదు ఇరువర్గాలు ఒకరిపై ఒకరు రాళ్ల దాడితో బీభత్సం సృష్టించాయి. రాళ్ల దాడిలో ఇద్దరు పోలీసులకు, ఇరు వర్గాలకు చెందిన పలువురు కార్యకర్తలకు గాయాలయ్యాయి. పోలీసులపై రాళ్ళ దాడి, టీడీపీ అభ్యర్థి జేసీ అస్మిత్ రెడ్డి వాహనం ధ్వంసం అయితే ఇక్కడ ఘర్షణ జరుగుతున్న విషయం తెలుసుకున్న పోలీసులు అక్కడికి రాగా వారి పైన కూడా రాళ్ల దాడికి పాల్పడ్డారు.రాళ్ల దాడిలో ఇద్దరు పోలీసులకు, ఇరువర్గాలకు చెందిన ఇరువురికి స్వల్ప గాయాలయ్యాయి. ఈ దాడిలో టిడిపి అభ్యర్థి జేసీ అస్మిత రెడ్డి వాహనం అద్దాలు ధ్వంసం అయ్యాయి.

పెద్దారెడ్డి , ఆయన కుమారుడి వాహనాలు ధ్వంసం..

ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి వాహనంతో పాటు కేతిరెడ్డి హర్షవర్ధన్ రెడ్డి, కంది గోపుల మురళి తోపాటు వైసీపీ వర్గీయులకు చెందిన మరో రెండు వాహనాలు ధ్వంసం అయ్యాయి. ఈ విషయం తెలుసుకున్న ఎస్పీ అమిత్ బర్దర్ సంఘటన స్థలానికి చేరుకుని ఇరువర్గాలను చెదరగొట్టారు. అనంతరం ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డిని అదుపులో తీసుకొని పోలీస్ స్టేషన్ కు తరలించారు.

## ఘర్షణలపై ఈసీ సీరియస్

**అమరావతి, మే 13 (అక్షరం న్యూస్)**

గుంటూరు జిల్లా తెనాలి, పల్నాడు జిల్లా మాచర్ల, అనంతపురంలో జరిగిన సంఘటలను ఎన్నికల సంఘం తీవ్రంగా పరిగణించింది. దాడులకు పాల్పడిన వారిపై గృహనిర్బంధంతో పాటు కేసులు పెట్టాలని ఈసీ ఆదేశించింది. పుంగనూరులో నిందితులను వదిలేసిన ఎస్ఐని సస్పెండ్ చేయాలని ఆదేశించింది. సాయంత్రం 4-6 గంటల మధ్య ఎలాంటి ఘటనలు జరిగినా చర్యలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించింది.

ఏపీలో శాంతిభద్రతలు విఫలం: ఈసీకి టిడిపి ఫిర్యాదు

ఎన్నికల సమయంలో ఆంధ్రప్రదేశ్‌లో శాంతిభద్రతలు పూర్తిగా విఫలమయ్యాయని తెలుగుదేశం పార్టీ కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసింది. ఉదయం నుంచి ఏపీలో 120కి పైగా హింసాత్మక ఘటనలు చోటు చేసుకున్నాయని టిడిపి మాజీ ఎంపీ కనక మేడల రవీంద్రకుమార్ కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశారు. పోలింగ్ వేళ శాంతిభద్రతలు పూర్తిగా విఫలమయ్యాయని తెలిపారు.

ఈమేరకు ఆ పార్టీ అధినేత చంద్రబాబు రాసిన లేఖతో పాటు మరో 11 ఫిర్యాదులను కనకమేడల ఈసీకి అందజేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. "అన్ని చోట్లా వైకాపా నేతలు హింసకు పాల్పడుతున్నారు. తెదేపా కార్యకర్తలు, ఏజెంట్లు, నేతలపై దాడి జరుగుతున్నా.. పోలీసులు ప్రేక్షక పాత్ర వహిస్తున్నారు. అధికార పార్టీ నేతలకు సహకరిస్తున్నారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘించిన వైకాపా అభ్యర్థులు, నేతలపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలి.

తెనాలి, తాడిపత్రి, నరసరావుపేట వైకాపా అభ్యర్థులపై వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. పల్నాడు, తాడిపత్రి, పులివెందుల సహా పలు ప్రాంతాల్లో హింసాత్మక ఘటనలు జరిగాయి. ఎన్నికల సమయంలో శాంతిభద్రతలు పూర్తిగా విఫలమయ్యాయని ఈసీ దృష్టికి తీసుకెళ్లాం. పలుచోట్ల పోలింగ్ నిలిపివేయడం దారుణం. ఈవీఎంలు ధ్వంసం చేసి, పలు చోట్ల ఓట్లు వేయకుండా ప్రజలను భయభ్రాంతులకు గురి చేశారు. శాంతిభద్రతల పరిణామాలు, ఓటింగ్ తీరు ఆందోళన కలిగిస్తోంది. హింసాత్మక ఘటనలు జరిగిన ప్రాంతాల్లో మరోసారి పోలింగ్ నిర్వహించాలని కోరాం" అని కనకమేడల తెలిపారు.

# రాష్ట్రంలో ముగిసిన ఎన్నికల పోలింగ్

**హైదరాబాద్, మే 13 (అక్షరం న్యూస్)**

హైదరాబాద్ : రాష్ట్రంలోని 17 లోక్‌సభ నియోజకవర్గాల్లో పోలింగ్ ప్రక్రియ ముగిసింది. ఉదయం 7 గంటలకు ప్రారంభమైన పోలింగ్ సాయంత్రం 6 గంటల వరకు ప్రశాంతంగా కొనసాగింది. పలు పోలింగ్ కేంద్రాల్లో 6 గంటలలోపు నిల్చున్న ఓటర్లకు ఓటు హక్కు వినియోగించుకునేందుకు ఎన్నికల అధికారులు అవకాశం కల్పిస్తున్నారు. 17 లోక్‌సభ నియోజకవర్గాల్లో సాయంత్రం 5 గంటల వరకు 61.16 శాతం పోలింగ్ నమోదైంది. 65 శాతం దాకా పోలింగ్ నమోదయ్యే అవకాశం ఉంది. ఇక సికింద్రాబాద్ కంటోన్మెంట్ అసెంబ్లీ నియోజకవర్గం ఉప ఎన్నికకు కూడా పోలింగ్ ప్రక్రియ ముగిసింది.

తెలంగాణలో మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలైన 13 అసెంబ్లీ నియోజకవర్గాల్లో సాయంత్రం 4 గంటలకు పోలింగ్ ముగిసింది. సాయంత్రం 4 గంటలకు క్యూలైన్లలో నిల్చున్న వారందరికీ ఓటేసేందుకు అధికారులు అవకాశం కల్పిస్తున్నారు. మిగిలిన 106 అసెంబ్లీ సెగ్మెంట్లలో సాయంత్రం 6 గంటలకు పోలింగ్ కొనసాగనుంది.

మహబూబాబాద్, పెద్దపల్లి, ఆదిలాబాద్, ఖమ్మం, వరంగల్ లోక్‌సభ నియోజకవర్గాల పరిధిలోని సమస్యాత్మకమైన 13 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభమై.. సాయంత్రం 4 గంటల వరకు కొనసాగింది. సిర్పూర్, ఆసిఫాబాద్, చెన్నూరు, బెల్లంపల్లి, మంచిర్యాల, మంథని, భూపాలపల్లి, ములుగు, పినపాక, ఇల్లెందు, భద్రాచలం, కొత్తగూడెం, అశ్వారావుపేట నియోజకవర్గాల్లో పోలింగ్ ప్రక్రియ ముగిసింది.



# ఓటు హక్కును వినియోగించుకున్న కలెక్టర్ ఉదయ్ కుమార్ మహేశ్వరి దంపతులు






**నాగర్ కర్నూల్ మే 13 (అక్షరం న్యూస్)**

నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ ఉదయ్ కుమార్ సతీమణి మహేశ్వరితో కలిసి తన ఓటు హక్కును వినియోగించుకున్నారు.ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ ఉదయ్ కుమార్ మానిటరింగ్ చేశారు. సోమవారం నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని సంఘమిత్ర పాఠశాల లోని 115 వ పోలింగ్ కేంద్రానికి చేరుకుని ఓటు వేశారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రం వద్ద ఏర్పాట్లను, అందుబాటులో ఉన్న సదుపాయాలు పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మీడియాతో మాట్లాడుతూ పార్లమెంటు నియోజకవర్గం పరిధిలో నిర్ణీత సమయానికి అన్ని పోలింగ్ బూత్ లలో ఓటింగ్ ప్రక్రియ ప్రారంభమైంది. ఉదయం 7 గంటలకు ముందే అనేక మంది ఓటర్లు పోలింగ్ బూత్ ల వద్దకు తరలివచ్చి, క్యూ లైన్ లో నిలబడి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. నాగర్ కర్నూల్ పార్లమెంట్ పరిధిలో ఉదయం 11గంటల వరకు 27.74.శాతం ఓటింగ్ సరళి నమోదయింది అన్నారు.నాగర్ కర్నూల్ పార్లమెంట్ పరిధిలో అన్ని పోలింగ్ కేంద్రాల్లో ఓటింగ్ ప్రక్రియ ప్రారంభం అయ్యిందని ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా కొనసాగుతుందన్నారు. నాగర్ కర్నూల్ పార్లమెంట్ పరిధిలోని స్థానిక జిల్లా కలెక్టర్ కార్యాలయం సమావేశ హాల్ నుండి వెబ్ కాస్టింగ్ కెమెరాల కంట్రోల్ రూమ్ ద్వారా పోలింగ్ సరళని పరిశీలించారు పోలింగ్ సజావుగా సాగేందుకు అవసరమైన సలహాలు సూచనలు అందించారు. ప్రతి రెండు గంటలకు ఒకసారి పోలింగ్ శాతాన్ని తెలిపేందుకు సిబ్బంది ద్వారా చర్యలు చేపట్టారు. ఉదయం నుంచి వాతావరణం చల్లగా ఉండటంతో అన్ని పోలింగ్ కేంద్రాలలో ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు క్యూలైన్లలో నిలిచి ఉన్నారని కలెక్టర్ తెలిపారు. సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ ప్రక్రియ కొనసాగుతుందని 6 గంటల వరకు పోలింగ్ కేంద్రం లోపల ఉన్నవారికి టోకెన్లు అందించడం జరుగుతుందని వారు ప్రశాంతంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవచ్చు అని వివరించారు.



# పోలింగ్ బూత్‌లో వైసీపీ ఎమ్మెల్యేకు చెంపదెబ్బ

**తెనాలి, మే 13 (అక్షరం న్యూస్)**

గుంటూరు జిల్లా తెనాలిలో దారుణం జరిగింది. ఉదయం నుంచే ఓటర్లు పోలింగ్ కేంద్రాల వద్ద బారులు తీరారు. తొందరగా ఓటు వేసి ఇంటికి వెళ్లిపోయాలని నిర్ణయించుకున్నాడు ఓ ఓటరు. ఈ క్రమంలో అతడికి ఊహించని ఘటన ఎదురైంది. తాజాగా వైసీపీ అభ్యర్థి అన్నాబత్తుని శివకుమార్ క్యూలైన్‌లో వెళ్లకుండా నేరుగా పోలింగ్ బూత్ వద్దకు వెళ్లారు. ఆయన వెళ్లడం గమనించిన ఓటరు.. అభ్యంతరం వ్యక్తంచేశారు. పట్టరాని కోపంతో ఆయనపైకి దూసుకెళ్లారు ఎమ్మెల్యే అభ్యర్థి అన్నాబత్తుని శివకుమార్. అంతటితో ఆగకుండా ఓటరు చెంప చెళ్లుమనిపించారు. అది చూసి షాకైన ఓటరు, ఆయనపైకి ఎదురుదాడికి దిగారు. ఈ క్రమంలో అభ్యర్థి అనుచరులు ఓటరుని పోలింగ్ స్టేషన్ వద్ద చితకబాదారు. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు అక్కడికి చేరుకుని పరిస్థితిని చక్కదిద్దే ప్రయత్నం చేశారు.

# ప్రశాంతంగా ఎన్నికలు..

మొత్తంగా రూ.330 కొట్ల సొత్తు స్వాధీనం

ఎన్నికల షెడ్యూల్ వచ్చినప్పటి నుంచి రూ.330 కోట్లు సొత్తు స్వాధీనం చేసుకున్నట్లుగా సీఈవో వికాస్‌రాజ్ తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 14 వందల కేంద్రాల్లో పోలింగ్ రాత్రి వరకూ కొనసాగుతోందని వెల్లడించారు. రాష్ట్ర వ్యాప్తంగా 44 స్ట్రాంగ్ రూమ్ లు ఏర్పాట్లు చేసినట్లుగా వివరించారు. ఈవీఎంలు తెల్లవారుజాము వరకు స్ట్రాంగ్ రూమ్‌లకు చేరతాయని తెలిపారు. కచ్చితమైన పోలింగ్ శాతం మంగళవారం మధ్యాహ్నం వరకు తెలుస్తుందన్నారు.

పోలింగ్ పై మంగళవారం స్క్రూటినీ ఉంటుందని, ఎక్కడైనా రీ-పోలింగ్ అవసరమైతే మంగళవారంనాడు్న తెలుస్తుందని వివరించారు. ఆయన ఎస్ఆర్‌నగర్‌లోని ఆదర్శ పోలింగ్ బూత్‌లో ఓటు హక్కు వినియోగించుకున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రశాంతంగా పోలింగ్ జరుగుతుందని చెప్పారు. ఓటర్లు, సిబ్బందికి ఎలాంటి అసౌకర్యం కలుగకుండా చూసుకుంటున్నట్లు చెప్పారు. ఓటు హక్కు ఉన్నవారు బాధ్యతగా వచ్చి ఓటు హక్కు వినియోగించుకోవాలని ఆయన ఉదయమే పిలుపునిచ్చారు.

ఆదివారం మధ్యాహ్నం వర్షం కారణంగా పోలింగ్ సిబ్బంది పోలింగ్ కేంద్రానికి చేరడానికి కొంత జాప్యమైందని చెప్పారు. పోలింగ్ కేంద్రాల్లో ఉదయం 5 గంటల 30 నిమిషాల నుంచి 6 గంటల 30 నిమిషాల మధ్య రాజకీయ పార్టీల ఏజెంట్ల సమక్షంలో మాక్ పోలింగ్ నిర్వహించారని చెప్పారు. అనంతరం మెయిన్ పోలింగ్ ప్రారంభమైందని పేర్కొన్నారు. 13 సమస్యాత్మక నియోజకవర్గాల్లో సాయంత్రం 4 గంటల వరకే పోలింగ్ ముగిసిందని వెల్లడించారు.

# పోలీసుల సేవలకు హ్యాట్సాఫ్..

దుర్ఘటనలు చోటు చేసుకోలేదని, సాయంత్రం నాలుగు గంటలకే మావోయిస్టు ప్రాంతాల్లో పోలింగ్ ప్రశాంతంగా ముగిసినట్లు డీజీపీ రవిగుప్తా తెలిపారు. ఎన్నికల ప్రారంభమైన దగ్గర్నుంచి.. చివరి ఈవీఎం స్ట్రాంగ్ రూమ్‌కు చేరేవరకూ డీజీపీ ఆఫీసులోని కట్రోల్ సెంటర్ నుంచి సీసీ కెమెరాల ద్వారా పర్యవేక్షించినట్లు తెలిపారు.

ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన నాటి నుంచి ఎన్నికలు ముగిసే వరకూ మొత్తం స్వాధీన సొత్తు విలువ రూ.191కోట్లకు చేరిందని డీజీపీ తెలిపారు. వీటిల్లో నగదు 98.82 కోట్ల వరకు పట్టుబడిందన్నారు. రూ 10.81 కోట్ల విలువైన మద్యం, రూ.7.11 కోట్ల విలువైన డ్రగ్స్, రూ.62.77 కోట్ల విలువైన ఆభరణాలు, రూ.11.65 కోట్ల విలువైన ఉచితాలతో కలిపి మొత్తం రూ.191.16 కోట్ల విలువైన సొత్తును స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు.

కాగా రాష్ట్ర వ్యాప్తంగా ఒక్క దుర్ఘటన కూడా జరగకుండా బందోబస్తు నిర్వహించిన హెూంగార్డు నుంచి ఏడీజీ స్థాయి అధికారి వరకూ అందరికీ డీజీపీ రవిగుప్తా కృతజ్ఞతలు తెలిపారు. వారి బందోబస్తుకు సహరించిన పోలీసు కుటుంబాలను కూడా డీజీపీ అభినందించారు. ఈ కార్యక్రమంలో స్టేట్ నోడల్ ఆఫీసర్స్ ఏడీజీలు సంజయ్‌కుమార్ జైన్, మహేశ్ భగవత్ పాల్గొన్నారు.

# బీఆర్‌ఎస్‌కు మంచి ఫలితాలు వస్తాయి : కేటీఆర్

**హైదరాబాద్, మే 13 (అక్షరం న్యూస్)**

లోక్‌సభ ఎన్నికల్లో అద్భుతమైన పోరాటపటిమ ప్రదర్శించిన క్షేత్రస్థాయి భారత రాష్ట్ర సమితి శ్రేణులు అందరికీ, పార్టీ నాయకులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నట్లు భారాస వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు. ఎదురుదెబ్బలు ఎన్ని కొట్టావు అన్నది కాకుండా ఎన్ని ఎదురుదెబ్బలు తిన్నా సవాళ్లు ఎదుర్కొనీ తిరిగి నిలబడి పోరాటం చేశామన్నదే ముఖ్యం అని వెల్లడించారు.

కష్టపడిన పార్టీ కార్యకర్తలకు కేటీఆర్ అభినందనలు తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల్లో పరాజయం పాలైన తర్వాత తిరిగి బలంగా నిలబడి కొట్లాడడం ఆషామాషి వ్యవహారం కాదన్నారు. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో అద్భుతమైన నిబద్ధతతో పార్టీ అధ్యక్షులు కేసీఆర్ వెంట నడిచారన్నారు. ఎన్నికల్లో ప్రజామోదం కోసం కొట్లాడిన తీరు అద్భుతం అన్నారు.

గత ఐదు నెలలుగా సామాజిక మాధ్యమాల్లో పార్టీ కోసం పని చేసిన, ప్రతి ఒక్క సోషల్ మీడియా వారియర్‌కి కేటీఆర్ ఈ సందర్భంగా ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. తమ పార్టీ సోషల్ మీడియా వారియర్లకు, కార్యకర్తలకు ఇతర పార్టీల మాదిరి ఏలాంటి చెల్లింపులు చేయకుండా పార్టీ మీద తెలంగాణ మీద ప్రేమతో పనిచేశారని కొనియాడారు.

కేవలం తెలంగాణ మీద ఉన్న ప్రేమ, కేసీఆర్ పైన ఉన్న అచంచలమైన విశ్వాసంతో తమ పార్టీ కార్యకర్తలు ఈ ఎన్నికల్లో తమ వాణిని బలంగా వినిపించారని, అద్భుతంగా కొట్లాడారన్నారు. తమ పార్టీ శ్రేణులు చేసిన ఈ పోరాటం గొప్ప ఫలితాలను ఇస్తుందని ఆశిస్తున్నట్లు కేటీఆర్ తెలిపారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులతో పాటు తమ వెంట నిలిచిన తెలంగాణ ప్రజలందరికీ కేటీఆర్ ధన్యవాదాలు తెలియజేశారు

# ఇండియా కూటమి అధికారంలోకి వస్తుంది

దేశంలో మోదీ వ్యతిరేక వేవ్ నడుస్తోందన్నారు. మోదీ రాజ్యాంగానికి వ్యతిరేకంగా మాట్లాడినా చర్యలు లేవన్నారు. నవనీత్ కౌర్ 15సెకన్ల కామెంట్స్ పై చర్యలు లేవన్నారు. బీజేపీ నేతలపై ఎంహెచ్ఏ కంప్లైంట్ చేయదన్నారు. కానీ ఒక వీడియో వైరల్ కేసులో తమపై ఎంహెచ్ఏ రంగంలోకి దిగిందన్నారు. ఏజెన్సీలను బీజేపీ దుర్వినియోగం చేస్తుందనడానికి ఇది నిదర్శనమన్నారు. బీజేపీ వాషింగ్ మెషిన్ లో చేరగానే కొందరు నాయకుల అవినీతి మరకలు తొలగిపోయాయా? అని ప్రశ్నించారు.కాంగ్రెస్ కు ఆదాని, అంబానీ డబ్బులు ఇస్తున్నారన్న మోదీని ఒక్కటే అడుగుతున్నా.. ఈడీ, సీబీఐ, ఐటీ అధికారులను పంపి ఆదానీ, అంబానీల ఆఫీసులపై, ఇళ్లల్లో సోదాలు నిర్వహించండన్నారు. మోదీ ఆరోపణలు నిజమైతే ఎందుకు వారిపై చర్యలు తీసుకోవడం లేదని అన్నారు. పంద్రాగస్టులోగా రైతు రుణమాఫీ చేసి తీరుతామన్నారు. రుణమాఫీ ఏమీ అసాధ్యమైన టాస్క్ కాదని రేవంత్ రెడ్డి అన్నారు.లోక్ సభ ఎన్నికలు తమ వంద రోజుల పాలనకు రెఫరెండమన్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతలను దెబ్బతీసి పెట్టుబడులు గుజరాత్ కు తరలించుకుపోవాలని బీజేపీ కుట్ర చేస్తోందన్నారు. యూపీ పరిస్థితిని తెలంగాణలో తీసుకురావాలని ప్రయత్నిస్తోందన్నారు. కేసీఆర్ పై తనకు సానుభూతి ఉందన్నారు. మానసిక ఒత్తిడితో, నిరాశతో భావోద్వేగంతో ఆయన ప్రకటనలు చేస్తున్నారన్నారు. కేసీఆర్ కూడా కేఏ పాల్ లాగే మాట్లాడుతున్నారని రేవంత్ రెడ్డి అన్నారు.

# రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలోని పోలింగ్ కేంద్రాలను సందర్శించిన సీపీ

ప్రశాంతమైన వాతావరణం లో పోలింగ్ నిర్వహణ.







జ్యోతి నగర్ మే 13 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్
రామగుండం పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్, ఐపిఎస్(ఐజి) రామగుండం పోలీస్ కమీషనరేట్ పెద్దపల్లి మంచిర్యాల జిల్లా లో సోమవారం ఎన్నికల సరళి బందోబస్తు ఏర్పాట్లను పర్యవేక్షించారు. మంథని నియోజకవర్గం లోని మంథని లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, రామగుండం నియోజకవర్గం గోదావరిఖని లోని సింగరేణి ట్రైనింగ్ సెంటర్ , పెద్దపల్లి నియోజకవర్గం పరిధిలోని పెద్దపల్లి పట్టణం లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని, మంచిర్యాల జిల్లాలోని చెన్నూర్ నియోజకవర్గం లోని మావోయిస్టు ప్రభావిత ప్రాంతం కోటపల్లి పోలీస్ స్టేషన్ పరిధి పంగిడి సోమారం లోని స్కూల్, చెన్నూర్ పట్టణ కేంద్రం లోని ప్రభుత్వ స్కూల్, బెల్లంపల్లి నియోజకవర్గం లోని బెల్లంపల్లి పట్టణంలోని బజారు ఏరియా లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను, రామన్ పల్లి వద్ద ఉన్న అంతరాష్ట్ర సరిహద్దు చెక్ పోస్ట్ ను పోలీస్ అధికారులతో కలిసి సందర్శించి, విధి నిర్వహణలో ఉన్న అక్కడి పోలీస్ అధికారులకు, సిబ్బందికి ఎన్నికల నిర్వహణ, పోలింగ్ తరువాత పోలింగ్ పరికరాలను కౌంటింగ్ కేంద్రాలకు తరలింపు గురించి పలు ఆదేశాలు సూచనలు చేశారు.

ఈసందర్భంగా సీపీ మాట్లాడుతూ....రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలో పోలింగ్ అనేది ప్రశాంతమైన వాతావరణంలో జరుగుతున్నాయి. ఎన్నికలు ప్రశాంతమైన వాతావరణంలో నిర్వహించేందుకు ఎలాంటి అవాంఛనియా సంఘటనలు, గోడవలు జరగకుండా పటిష్టమైన భద్రత ఏర్పాట్లు చేయడం జరిగింది. ప్రజలు అందరు పోలీస్ వారి సూచనలు పాటిస్తూ పోలీస్ వారికీ సహకరించడం జరుగుతుంది. ప్రజలు అందరు వచ్చి తమ ఓటు హక్కును స్వేచ్ఛాయుతంగా వినియోగించుకోవాలి పోలీస్ సిబ్బంది వారికి భద్రత కల్పిస్తూ, పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టడం జరిగింది అని సీపీ గారు తెలిపారు. మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలలోసెల్ ఫోన్ సిగ్నల్ లేని ప్రాంతాలలో సాటిలైట్ ఫోన్ లను ఉపయోగించడం జరుగుతుంది, ప్రాణహిత పరివాహక ప్రాంతంలో, ఫెర్రి పాయింట్స్ వద్ద, పోలింగ్ బూత్ ప్రాంతాలలో డ్రోన్ కెమెరా తో నిరంతర పర్యవేక్షణ, నిఘా కొనసాగుతుందని, స్పెషల్ పార్టీ, గ్రేహౌండ్స్ పార్టీ లతో ఏరియా డామినేషన్, కూబింగ్ లు నిర్వహించడం జరుగుతుంది అని సీపీ తెలిపారు.

సిపి వెంట స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు గోదావరిఖని ఏసీపీ రమేష్ , జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు, బెల్లంపల్లి ఏసీపీ రవి కుమార్, మంచిర్యాల ఏసీపీ ప్రకాష్, టాస్క్ ఫోర్స్ ఏసీపీ మల్లారెడ్డి, గోదావరిఖని 1 టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్ర సేన్, మంథని సీఐ వెంకటేశ్వర్లు, పెద్దపల్లి సీఐ కృష్ణ, చెన్నూర్ రూరల్ సీఐ సుధాకర్, చెన్నూర్ టౌన్ సీఐ రవీందర్, బెల్లంపల్లి టౌన్ ఇన్స్పెక్టర్ దేవయ్య, రూరల్ సీఐ ఆఫ్జాలొద్దీన్ ,ఎస్ఐ లు పాల్గొన్నారు.

## ఓటు హక్కు వినియోగించుకున్న ఐఎన్టీయూసీ నాయకులు



జ్యోతి నగర్ మే 13 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్
పార్లమెంటు ఎన్నికల్లో భాగంగా గోదావరిఖని లో ఐ ఎన్ టి యు సి సెక్రెటరీ జనరల్ జనక్ ప్రసాద్ యూనియన్ సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ధర్మపురి గారు ఉమ్మడి రాష్ట్రాల రాష్ట్రాల ఐ ఎన్ టి యు సి కార్యదర్శి పూసల తిరుపతి సెంట్రల్ కమిటీ నాయకులు మంద రమేష్ పోతర వేణి సమ్మయ్య పోచం ఎట్టెం కృష్ణ తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ప్రతి ఐ ఎన్ టి యు సి నాయకులు కార్యకర్తలు ఓటు వేయాలని వారు కోరారు.

## ఓటు హక్కు వినియోగించుకున్న విగ్రాం శ్రీనివాస్ గౌడ్ ఫ్యామిలీ...



మెదక్ బ్యూరో, పెద్ద శంకరంపేట, మే 13 ( అక్షరం న్యూస్ ):
పార్లమెంట్ ఎలెక్షన్ లో భాగంగా జహీరాబాద్ పార్లమెంట్ శంకరం పెట లోని బూత్ నం 139 లో విగ్రాం శ్రీనివాస్ గౌడ్ కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కును వినియోగించుకున్నారు.. అనంతరం విగ్రహం శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ... ప్రతి ఒక్కరూ అమూల్యమైన ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు.

## ఓటు హక్కు వినియోగించుకున్న జిల్లా కలెక్టర్

### క్యూలైన్‌లో నిల్చోని సామాన్యుడిలా...



పెద్దపల్లి ప్రతినిధి మే 13 అక్షరం న్యూస్
ఆయన జిల్లా కలెక్టర్... అంటే జిల్లాకు బాస్ ఆయన ఓటు హక్కు కలిగిన పౌరుడే కదా... అయితే ఒక సామాన్య పౌరుడిలా పెద్దపల్లి జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్ తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. క్యూలైన్లో నిల్చుని సామాన్యుడిలా తన ఓటును వేశారు.పెద్దపల్లి పట్టణం రంగంపల్లిలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల పోలింగ్ స్టేషన్ నంబర్ -79 లో సామాన్యుడిలా క్యూ లైన్ లో నిలబడి తన ఓటు హక్కు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ వినియోగించుకోవడం ఇక్కడ అందర్నీ అబ్బురపరిచింది.

## అకాల వర్షానికి నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి

### మాజీ ఎమ్మెల్యే పెద్ది



వరంగల్ జిల్లా/ ఖానాపురం మండలం /మే 13 అక్షరం న్యూస్/ మండలంలో గత రాత్రి కురిసిన అకాల వర్షానికి ఖానాపూర్, బుధరావుపేట గ్రామాల్లో తడిచిన వడ్లను పరిశీలించి, అనంతరం రైతులకు ధైర్యం చెప్పి ఓదార్చిన మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..అకాల వర్షానికి నష్టపోయిన రైతులను ప్రభుత్వమే ఆదుకోవాలి. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు మద్దతు ధరతో పాటు క్వింటాల్ కి 500 అదనంగా బోనస్ ఇచ్చి వెంటనే రాష్ట్ర ప్రభుత్వం తడిచిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలి.. నియోజకవర్గంలో వరి పంటతో పాటు దెబ్బతిన్న ఇతర పంటలను కూడా సంబంధిత అధికారులతో వెంటనే సర్వే నిర్వహించి, నష్టపోయిన రైతులకు ఎకరాకు 25000/- నష్టపరిహారాన్ని అందించాలని ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేస్తుంది..ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వెంట మండల నాయకులు, ప్రజాప్రతినిధులు పార్టీ శ్రేణులు, తదితరులు ఉన్నారు.

## వెంటనే స్పందించిన జేఎల్ఎం

రామగిరి (పెద్దపెల్లి జిల్లా) మే 13 అక్షరం న్యూస్:
రామగిరి మండలం సెంటినరీ కాలనీలోని పోలింగ్ కేంద్రమైన అయినా వాణి సెకండరీ పాఠశాల వెళ్లే దారిలో సర్వీస్ వైర్ తెగి పడడంతో ఓటర్లకు ప్రమాదం సంభవిస్తుందని కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షుడు కాటన్ సత్యం తెలపడంతో పన్నూరు గ్రామపంచాయతీ జేఎల్ఎం ఈశ్వరోజు ప్రభాకర్ వెంటనే స్పందించి సర్వీస్ వైరును సరి చేయడం జరిగింది. వెంటనే స్పందించిన జేఎల్ఎం ను పలువురు అభినందించారు..



## ప్రజలు స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలి.

### - మంథని ఆర్డీవో, హనుమా నాయక్.



పెద్దపల్లి/ కమాన్పూర్/ మే13/ అక్షరం న్యూస్:
ప్రజలు స్వేచ్ఛగా,నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి, మంథని ఆర్డీవో హనుమా నాయక్ తెలిపారు. లోక్ సభ ఎన్నికల సందర్భంగా మండలంలోని కమాన్ పూర్, జూలపల్లి, గుండారం గ్రామాల్లోని పోలింగ్ స్టేషన్ లను సందర్శించి పోలింగ్ సరళిని పరిశీలించారు. ఓటు హక్కు వినియోగించుకునే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులూ తలెత్తకుండా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. అనంతరం ఓటర్ల గుర్తింపు కార్డులు, స్లిప్పులు పరిశీలించారు. పోలింగ్ విధానం పరిశీలించి, పోలింగ్ సిబ్బందితో మాట్లాడి సంతృప్తి వ్యక్తం చేశారు. మంథని నియోజకవర్గం లోని అన్ని చోట్ల పోలింగ్ ప్రశాంతంగా జరుగుతోందన్నారు. ఆయన వెంట తహసీల్దార్ ఎండి. అరీఫోద్దీన్, నాయబ్ తహసీల్దార్ సూదటి కోటేశ్వర్ రావు పాల్గొన్నారు.

## పోలింగ్ సరళిని పరిశీలించిన అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్.



పెద్దపల్లి/ కమాన్పూర్/ మే13/ అక్షరం న్యూస్:
పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలోని కమాన్పూర్ జిల్లా పరిషత్ హై స్కూల్ లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రం 44, 45, 46, 47, 48, 49, 50 లను అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ సందర్శించి పోలింగ్ సరళిని, ఓటర్ల కోసం చేసిన ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఓటర్లు తమ తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని సూచించారు. ఆయన వెంట తహసీల్దార్ ఎండి. అరీఫోద్దీన్, నాయబ్ తహసీల్దార్ సూదటి కోటేశ్వర్ రావులు ఉన్నారు.

## ఓటు హక్కు వినియోగించుకున్న రామగుండం ఎమ్మెల్యే దంపతులు

జ్యోతి నగర్ మే 13 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్
పార్లమెంట్ ఎన్నికలలో భాగంగా పెద్దపల్లి పార్లమెంటు స్థానానికి జరుగుతున్న ఓటింగ్ లో రామగుండం ఎమ్మెల్యే దంపతులు మక్కన్ సింగ్ -మనాలి రాజ్ ఠాగూర్ 22వ డివిజన్లోని పోలింగ్ స్టేషన్ 29లో అయోధ్య నగర్, రామగుండంలో వారి అమూల్యమైన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఓటు హక్కు వినియోగించుకోవడం ప్రాథమిక హక్కుగా పౌరులుగా మనందరి బాధ్యత అని తప్పకుండా రాజ్యాంగం ప్రసాదించిన హక్కుగా భావించి ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోగలరని ఈ సందర్భంగా తెలియజేశారు.




## పెద్దశంకరంపేట్ లో ఓటింగ్ సరళిని పరిశీలించిన... బీజేపీ నాయకుల పర్యటన

మెదక్ బ్యూరో, పెద్దశంకరంపేట్, మే13(అక్షరం న్యూస్):
పెద్ద శంకరంపేట మండల పరిధిలోని కమలాపూర్ చీలపల్లి ఆరేపల్లి.. పుత్తలూరు రామోజీ పల్లి.. వీరోజిపల్లి కొత్తపేట.. జూకల్.. మాడుశెట్టిపల్లి... మూసాపేట్ కోలపల్లి లక్ష్మాపూర్.. బూరుగుపల్లి.. కట్టెల వెంకటాపురం మల్కాపూర్ బద్దారం గొట్టిముక్కుల.. బుజరాన్ పల్లి టెంకటి.. జి వెంకటాపూర్.. రాఘవాణి తాండ.. తదితర గ్రామాలలో పెద్ద శంకరంపేట పట్టణంలో స్థానిక బిజెపి కార్యకర్తలతో నాయకులతో కలిసి ఎన్నికల సరళని పరిశీలించి .. ఓటింగ్ సరళిని అడిగి తెలుసుకున్నారు..

## ఓటు హక్కును హక్కును వినియోగించుకున్న మున్సిపల్ చైర్‌పర్సన్ దాసరి మమత ప్రశాంత్‌రెడ్డి



పెద్దపల్లి టౌన్ మే 13 అక్షరం న్యూస్
పెద్దపల్లి పట్టణంలోని ఇండియ మిషన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు సోమవారం రోజున మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ దాసరి మమత ప్రశాంత్ రెడ్డి తమ యొక్క ఓటు హక్కు వినియోగించుకున్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగం మనకు కల్పించినటువంటి ఆయుధం ఓటు హక్కు అని అటువంటి ఓటు హక్కును ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని అన్నారు

## అమెరికా నుండి వచ్చి ఓటు హక్కు వినియోగించుకున్న విద్యార్థిని కావ్య



రామగిరి (పెద్దపెల్లి జిల్లా) మే 13 అక్షరం న్యూస్ :
ఓటు హక్కు అమూల్యమైనదని ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకోవాలని ఆ విద్యార్థిని అమెరికా నుంచి ఇండియాకు వచ్చి ఓటు హక్కు వినియోగించు కున్నది. వివరాల్లోకి వెళితే రామగిరి మండలం పన్నూరు గ్రామానికి చెందిన చిందంసమ్మయ్య చిన్న కూతురు చిందం కావ్య అమెరికాలోని పెన్సిల్వేనియా సిటీ గణను యూనివర్సిటీ లో చదువుతున్న విద్యార్థిని కావ్య తెలంగాణలో జరుగుతున్న పార్లమెంటు ఎన్నికల్లో ఓటు కోసం తమ సొంత ఊరు పన్నూరు గ్రామానికి వచ్చి ఓటు హక్కును వినియోగించుకున్నది.

## ఓటు హక్కును వినియోగించుకున్న ఐటి శాఖ మంత్రి

రామగిరి (పెద్దపెల్లి జిల్లా) మే 13 అక్షరం న్యూస్:
భూపాలపల్లి జిల్లా కాటారం మండలం స్వగ్రామం ధన్వాడ లోని ప్రభుత్వ పాఠశాలలో ఓటు హక్కు వినియోగించుకున్న తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. అనంతరం మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలని సాయంత్రం వరకు కొనసాగే పోలింగ్ కేంద్రాల్లో ప్రతి ఒక్కరూ పాల్గొని ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు.



# జనగామ, చేర్యాలలో ఉద్రిక్తత

### అధికార కాంగ్రెస్ పార్టీకి పోలీసుల వత్తాసు
### పోలీసు అధికారుల తీరుపై ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఫైర్

జనగామ, మే 13 (అక్షరం న్యూస్)



జనగామ జిల్లా కేంద్రంతోపాటు సిద్దిపేట జిల్లా చేర్యాలలో ఉద్రిక్తతల నడుమ సోమవారం పోలింగ్ జరిగింది. జనగామలో అధికార కాంగ్రెస్ పార్టీకి పోలీసులు వత్తాసు పలకడం, కాంగ్రెస్ యూత్ నాయకుడితోపాటు పదుల సంఖ్యలో అనుచరులను పోలింగ్ కేంద్రాల్లోకి అనుమతించడంపై బీఆర్ఎస్ శ్రేణులు అభ్యంతరం చెప్పడంతో ఇరు పార్టీ నేతల నడుమ వాగ్వాదం జరిగి ఉద్రిక్తతకు దారితీసింది. ఎన్నికల సంఘం నుంచి ఎలాంటి అనుమతి పత్రం లేకున్నా డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి కుమారుడు ప్రశాంత్‌రెడ్డి, అతని అనుచరులను పట్టణంలోని ధర్మకంచ పోలింగ్ కేంద్రం గేటు లోపలికి పోలీసులు అనుమతించారు. అక్కడికి చేరుకున్న ఎమ్మెల్యే పోలీసుల తీరును తప్పుపట్టారు. ఇదే విషయమై జనగామ ఏసీపీ అంకిత్, అర్బన్ సీఐ రఘుపతిరెడ్డిని నిలదీశారు. బీఆర్ఎస్ శ్రేణుల ఆందోళనతో పోలింగ్ కేంద్రం ఆవరణలో ఉన్న కాంగ్రెస్ నాయకులను బయటకు పంపించారు. ఈ క్రమంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులు నినాదాలు, ప్రతి నినాదాలతో తోపులాటకు దిగి ఒకదశలో గొడవకు దారితీసింది. ఈ క్రమంలో తనపై రెండు చేతులువేసి నెట్టివేసేందుకు ప్రయత్నించిన ఏసీపీ అంకిత్‌పై ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి సీరియస్ అయ్యారు.

గానుగపహాడ్ గ్రామంలో సైతం ఓటేసేందుకు రోడ్డుపై ఉన్న ప్రజలను అర్బన్ సీఐ అకారణంగా లాఠీచార్జి చేశారని మండిపడ్డారు. పోలింగ్ సందర్భంగా జరిగిన సంఘటనలపై ఎన్నికల సంఘానికి, డీజీపీకి ఫిర్యాదు చేస్తామని వెల్లడించారు. కాగా సిద్దిపేట జిల్లా చేర్యాల పట్టణంలోని బాలికల పాఠశాల, పెద్దమ్మగడ్డ పాఠశాల పోలింగ్ కేంద్రాల వద్ద అధికార కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకుల మధ్య ఘర్షణ వాతావరణం నెలకొంది. పట్టణంలోని బాలికల పాఠశాల పోలింగ్ కేంద్రంలో కొంద రు అధికార పార్టీ నాయకులు లోనికి వెళ్లి ప్రచారం చేస్తున్నారని తెలుసుకున్న బీఆర్ఎస్ నాయకులు అక్కడికి వెళ్లి అభ్యంతరం తెలిపారు. జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి పోలింగ్ కేంద్రంలో ఓటింగ్ సరళిని పరిశీలించేందుకు అక్కడికి వెళ్లారు. అదే సమయంలో కొందరు కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే పల్లాతో వాగ్వాదానికి దిగారు. ఈ సమయంలో ఒకరిపై ఒకరు పిడిగుద్దులు గుద్దుకునే స్థాయికి చేరుకోవడంతో పలువురు జోక్యం చేసుకుని వారించే ప్రయత్నం చేసినప్పటికీ గొడవ తగ్గుముఖం పట్టలేదు. సుమారు గంటపాటు వాగ్వాదం, తోపులాట జరిగింది.

# సీబీఎస్ఈ ఫలితాల్లో బాలికల హవా

### టెన్త్‌లో 93 శాతం, 12లో 88% మంది పాస్
### జూలై 15 నుంచి సప్లిమెంటరీ పరీక్షలు

హైదరాబాద్, మే 13 :



సీబీఎస్ఈ 10, 12 తరగతుల ఫలితాల్లో మరోసారి బాలికలు రాణించారు. గత ఏడాదితో పోలిస్తే 90–95 శాతం మార్కులు సాధించిన విద్యార్థుల శాతం కూడా పెరిగింది. సోమవారం సీబీఎస్ఈ 10, 12 తరగతుల ఫలితాలను విడుదల చేసింది. పదో తరగతిలో 93.60 శాతం (గత ఏడాది కంటే 0.48 శాతం ఎక్కువ), 12వ తరగతిలో 87.98 శాతం (గత ఏడాది కంటే 0.65 శాతం ఎక్కువ) విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. సామర్థ్య ఆధారిత ప్రశ్నల సంఖ్య పెంచడం వల్ల ఉత్తీర్ణత శాతం పెరిగిందని అధికారులు తెలిపారు. అనారోగ్యకరమైన పోటీని నివారించేందుకు ఈ ఏడాది విద్యార్థుల మెరిట్ లిస్ట్, వ్యక్తిగతంగా విద్యార్థులకు ఇచ్చే ఫస్ట్, సెకండ్, థర్డ్ డివిజన్లు ప్రకటించడం లేదని వెల్లడించారు. 12వ తరగతి ఫలితాల్లో 90 శాతానికి పైగా మార్కులు సాధించిన వారిలో 262 మంది విద్యార్థులు ప్రత్యేక అవసరాలు కలిగినవారని తెలిపారు. ప్రస్తుత పరీక్షల్లో ఉత్తీర్ణులు కాని వారి కోసం జూలై 15న సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహిస్తామని చెప్పారు. ఈ విద్యా సంవత్సరంలో 10, 12 తరగతులు చదువుతున్న విద్యార్థులకు వార్షిక పరీక్షలు 2025 ఫిబ్రవరి 15 నుంచి మొదలవుతాయని ప్రకటించారు.

తెలంగాణ విద్యార్థుల సత్తా

సీబీఎస్ఈ 10, 12వ తరగతి ఫలితాల్లో జాతీయ స్థాయిలో తెలంగాణ విద్యార్థులు సత్తాచాటారు. 10, 12వ తరగతుల ఫలితాలను సీబీఎస్ఈ సోమవారం విడుదల చేసింది. 12వ తరగతి ఫలితాల్లో లక్షద్వీప్ 100 శాతంతో మొదటిస్థానంలో నిలువగా, 99.91 శాతంతో కేరళ రెండోస్థానంలో, 99.15 శాతంతో తెలంగాణ మూడోస్థానంలో నిలిచాయి. ఇక పదోతరగతి ఫలితాల్లో 99.79 ఉత్తీర్ణత శాతంతో కేరళ మొదటి స్థానంలో నిలువగా, 99.84 శాతంతో తమిళనాడు, 99.81 శాతంతో పుదుచ్చేరి, 99,66 శాతంతో ఏపీ, 99,55 శాతంతో తెలంగాణ తొలి ఐదు స్థానాల్లో నిలిచాయి. సీబీఎస్ఈ 12వ తరగతి ఫలితాల్లో తెలంగాణ నుంచి 8,337 మంది పరీక్షకు హాజరుకాగా, 8,266 మంది (99.15శాతం) ఉత్తీర్ణులయ్యారు. ఇక పదో తరగతి ఫలితాల్లో రాష్ట్రం నుంచి 45,669 మంది హాజరు కాగా, వీరిలో 45,465 మంది (99.55శాతం) ఉత్తీర్ణులయ్యారు.

# ఎన్నికల ఫలితాలు మావైపే : కిషన్‌రెడ్డి



హైదరాబాద్,: లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీకి మంచి ఫలితాలు రానున్నాయని, దేశమంతా ప్రజాస్వామ్య పండగ జరుపుకుంటామని ఆ పార్టీ రాష్ట్రశాఖ అధ్యక్షుడు, కుంద్రమంత్రి గంగాపురం కిషన్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణలో బీజేపీ కొత్త శక్తిగా మారుతుందని పేర్కొన్నారు. 2023 ఎన్నికల్లో ఇతర పార్టీలకు ఓటు వేసిన వారంతా.. ఈసారి బీజేపీకి మద్దతుగా నిలిచారని స్పష్టం చేశారు.

యువకులు, మహిళలు ఏకమై బీజేపీని ఆదరించారని తెలిపారు. పట్టణ ప్రాంతాల్లో పోలింగ్ శాతం కాస్త తగ్గినా.. పోలైన ఓట్లు బీజేపీకి అనుకూలంగా ఉన్నాయని మాకు సమాచారం వచ్చిందని కిషన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం ఆయన మీడియాతో మాట్లాడారు%ౌ

%"2019 పార్లమెంటు ఎన్నికల్లో 62.7శాతం పోలింగ్ నమోదైంది. ఈసారి పోలింగ్ పర్సెంటేజ్ 65 శాతం దాటుతుందని తెలుస్తుంది. అన్ని నియోజకవర్గాల్లో బీజేపీకి ప్రజల నుంచి సానుకూల స్పందన వచ్చింది. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు పార్టీలకు అతీతంగా.. మోదీకి అండగా నిలిచారు. 2023 ఎన్నికల్లో ఇతర పార్టీలకు వేసిన వారంతా.. ఈసారి బీజేపీకి మద్దతుగా నిలిచారు.

యువకులు, మహిళలు ఏకమై బీజేపీని ఆదరించారు. పట్టణ ప్రాంతాల్లో పోలింగ్ శాతం కాస్త తగ్గినా.. పోలైన ఓట్లు బీజేపీకి అనుకూలంగా ఉన్నాయని మాకు సమాచారం వచ్చింది. ఓటింగ్ తగ్గటానికి చాలా కారణాలున్నాయి. చాలామంది ఆంధ్రప్రదేశ్ ఎన్నికలకు వెళ్లడం, తదితర కారణాలతో ఓటింగ్ తగ్గిందని తెలుస్తోంది" అని ఆయన పేర్కొన్నారు.

"ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా ముగియడం సంతోషకరం. సహకరించిన అన్ని పార్టీల కార్యకర్తలకు ధన్యవాదాలు. కాంగ్రెస్ పార్టీ ప్రజలను రెచ్చగొట్టే ప్రయత్నం చేసింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాహుల్ గాంధీ కుటిల యత్నాలను ప్రజలు పట్టించుకోలేదు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ఆ పార్టీ కార్యకర్తలే వారి మాటలను సీరియస్ గా తీసుకోలేదు. పట్టణ ప్రాంతాల్లో పోలింగ్ శాతం తగ్గినా బీజేపీకి అనుకూలంగా ఉందని భావిస్తున్నాను.

మేము ముందుగా చెప్పినట్లుగా.. ఈ ఎన్నికల్లో బీజేపీకి మంచి ఫలితాలు రానున్నాయి. మా పార్టీ అభ్యర్థులపై తీవ్ర స్థాయిలో దుష్ప్రచారం చేశారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల కార్యకర్తలు.. వారి నాయకుల మాటలను పట్టించుకో లేదు. బీజేపీ కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదాలు. ఎన్నికలకు ముందు బండి సంజయ్ నేతృత్వంలో వివిధ యాత్రలు చేశాం.

ఆ తర్వాత అసెంబ్లీ ఎన్నికలు, అనంతరం పార్లమెంటు– ఎన్నికలకు శ్రమించిన కార్యకర్తలకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నా. ఇవాళ జరిగిన పోలింగ్‌తో బీజేపీ తెలంగాణలో కొత్త శక్తిగా నిలుస్తుందనడంలో సందేహం లేదు. కేంద్ర పార్టీ అనేక రకాలుగా మాకు సహకరించింది. తెలంగాణ అభివృద్ధికి నడ్డా నాయకత్వంలో సంపూర్ణ సహకారం లభించింది" అని కేంద్రమంత్రి వివరించారు.

సికింద్రాబాద్‌లో బీజేపీ విజయం ఖాయం..

"ఓటింగ్ శాతంతో సంబంధం లేకుండా సికింద్రాబాద్‌లో బీజేపీ విజయం సాధిస్తుంది. అందులో అనుమానం లేదు. అర్బన్ ఏరియాలో ఓటర్ లిస్టుకు సంబంధించిన సంస్కరణలు జరగాలి. ఓటర్ లిస్టును ప్రభుత్వం వెరిఫికేషన్ చేయాలి. చనిపోయిన ఓటర్ల పేర్లు ఇచ్చినా తొలగించ లేదు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో వేల ఓట్లను తొలగించారు. వేల ఓట్లను డిలీట్ అని పేర్కొన్న జాబితాను నిన్న రాత్రే మాకు ఇచ్చారు. కుట్రపూరితంగా ఈ తొలగింపు జరిగింది. ఆధార్ కార్డుతో అనుసంధానం చేస్తే బాగుండేది.

మా ఇంట్లో నా ఓటు ఒక దగ్గర, మా బాబు ఓటు మరో దగ్గర ఉంది. రానున్న రోజుల్లో దీనిపై ఆలోచన చేసి చాలా మార్పులు చేయాల్సిన అవసరం ఉంది. ఈ పండుగను ప్రజాస్వామ్య పండుగలా జరుపుకోవాలని మోదీ చెప్పారని మాత్రమే తాను చెప్పాను. మోడీ పేరును తెలంగాణాలో నిషేధించారా? కాంగ్రెస్ నేతల మాటలు అర్థరహితం. ఈ స్థాయికి కాంగ్రెస్ పార్టీ దిగజారింది. రాహుల్ గాంధీ కాంగ్రెస్ పార్టీకి నేతృత్వం వహించినన్ని రోజులు బీజేపీకి డోకా లేదు. కాంగ్రెస్ పార్టీ కోసం మజ్లిస్ కార్యకర్తలు పని చేశారు" అని కిషన్ రెడ్డి ఆరోపించారు.

# ఓటరు పోలింగ్ బూత్ వెళ్లకుండానే పడిన ఓటు.

### సాయంత్రం వరకు చూసి చివరకి టెండర్ ఓటు వేయించిన అధికారులు

**మునుగోడు మే 13 (అక్షరం న్యూస్)**

సంస్థాన్ నారాయణపురం మండల వ్యాప్తంగా పోలింగ్ సవ్యంగా కొనసాగింది. మండల కేంద్రంలోని పోలింగ్ బూతు నెంబర్ 100 లో ఓటర్ చిలివేరు శ్రావణి భర్త సురేష్ ఓటు వేయడానికి పోలింగ్ బూత్ కి వెళ్లి ఓటర్ స్లిప్పు చూపించగా ఆమె వెళ్లకముందే వేశారని అధికారులు తిప్పి పంపించడం జరిగింది. ఓటర్ లిస్టులో ఉన్న ఇద్దరు చిలివేరు శ్రావణి పేరుమీద ఉన్న రెండు ఓట్లు పోలయ్యాయి. దాంతో నేను వేయని ఓటు ఎవరు వేశారని అధికారులను నిలదీయగా సాయంత్రం వరకు ఉండమని చెప్పారు..ఆమే తిరిగి మల్లీ వెళ్లి గట్టిగా అడగ్గా టెండర్ ఓటు వేయించి పంపించారు.. దీంతో అక్కడ కాసేపు నాయకులకు పోలీసులకు ఘర్షణ వాతావరణం నెలకొన్నది.



### పోలింగ్ కేంద్రాలలో విస్తృతంగా పర్యటించిన జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ ప్రియాంక అల






**భద్రాద్రి కొత్తగూడెం మే 13 (అక్షరం న్యూస్)**

జిల్లాలో సోమవారం ఉదయం 7 గంటల నుంచి ప్రక్రియ ప్రారంభమైందని, జిల్లాలో ప్రశాంతంగా ఎన్నికల పోలింగ్ ప్రక్రియ కొనసాగుటకు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల పోలింగ్ కేంద్రాలను విస్తృతంగా పరిశీలన చేశారు. కొత్తగూడెం నియోజకవర్గం వర్గ పరిధిలో జరుగుతున్న పోలింగ్ సరళిని ప్రత్యక్షంగా పర్యవేక్షించారు. కొత్తగూడెం నియోజకవర్గం పరిధిలోని లక్ష్మీదేవి పల్లి మండలం చేతకొండ మహిళా పోలింగ్ స్టేషన్ ను సందర్శించి అక్కడ ఏర్పాట్లును పరిశీలించారు. సింగరేణి ఉమెన్స్ కాలేజీలో ఏర్పాటు చేసిన మోడల్ పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి పోలింగ్ సరళిని పరిశీలించారు. ఓటర్లకు కల్పించిన సౌకర్యాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ కేంద్రాల్లోకి సెల్ ఫోన్లు అనుమతి లేదని నిశితంగా పరిశీలించి పోలింగ్ కేంద్రంలోకి అనుమతించాలని అధికారులకు సూచించారు. అనంతరం పాల్వంచ మండలం లోని సిల్ క్యాంపస్, నవభారత్ ఎదురుగా72వ పోలింగ్ కేంద్రంలోకలెక్టర్ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అక్కడ ఓటర్లు ఏర్పాటు చేసిన ఏర్పాట్లపై అధికారులకు కొన్ని సూచనలు చేశారు. అనంతరం పోలింగ్ కేంద్రం వద్ద ఏర్పాటు చేసిన స్వీప్ సెల్ఫీ పాయింట్ వద్ద ఫోటో దిగారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విధిగా అందరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలిపారు. పాల్వంచ ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రం వద్ద ఏర్పాట్లు ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఎన్నికల పోలింగ్ ప్రక్రియలో ఏదైనా సమస్య తలెత్తినట్లయితే వెంటనే తమ దృష్టికి తేవాలని అధికారులను ఆదేశించారు. అనంతరం జగన్నాథపురంలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో సందర్శించారు. అక్కడ దివ్యాంగులు తమ ఓటు హక్కు వినియోగించుకోవడానికి వీలుగా పోలింగ్ కేంద్రాలకు తరలించడానికి ఏర్పాటు చేసిన వాహనాలను పరిశీలించారు. ఈ పర్యటన లో కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ విద్యా చందన, తాహశీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు ఎంపీడీఓలు తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ కేంద్రాల్లో ఓటు వేసిన ములుగు జిల్లా కలెక్టర్



**ములుగు:మే 13 (అక్షరం న్యూస్)**

లోక్ సభ పోలింగ్ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారిని కలెక్టర్ ములుగు ఇలా త్రిపాఠి, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు శ్రీజ క్యూ లైన్ లో నిలబడి తన ఓటు హక్కు వినియోగించుకున్నారు. మహబూబాబాద్ పార్లమెంట్ పరిధిలోని ములుగు అసెంబ్లీ నియోజకవర్గం లో ములుగు జిల్లా కేంద్రం లోని జిల్లా పరిషత్ ఉన్నత బాలికల పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రం సంఖ్య 136 లో ఉదయం 7.30 గంటలకు తన ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఎన్నికల అధికారిని మాట్లాడుతూ, లోక్ సభ ఎన్నికల పోలింగ్. సజావుగాజరుగుతుందని, ములుగు జిల్లా కేంద్రం లోని పోలింగ్ కేంద్రంలో ఉన్న తన ఓటు హక్కును తాను బాధ్యతగా వచ్చి వినియోగించుకోవడం జరిగిందని తెలిపారు. కేంద్రం వద్ద ఏర్పాట్లను, అందుబాటులో ఉన్న సదుపాయాలు పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్ల కోసం అవసరమైన అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేశామని, ప్రజలు తమకు అందించిన పోలింగ్ స్లిప్పులతో పాటు ఓటర్ ఐ.డి. కార్డు లేదా ప్రభుత్వం జారీ చేసిన 12 గుర్తింపు కార్డులలో ఏదైనా ఒక గుర్తింపు కార్డు తీసుకొని వచ్చి పోలింగ్ కేంద్రంలో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. వేసే ఓటే మన భవిష్యత్తును నిర్దేశిస్తుందని, ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య ఎన్నికలో మనమంతా భాగస్వామ్యం కావాలని, ప్రతి ఒక్క ఓటరు ఓటు వేయాలని ప్రజాస్వామ్యాన్ని సంరక్షించాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.

ఉదయం 7.00 గంటలకు ముందే అనేక మంది ఓటర్లు పోలింగ్ బూత్ ల వద్దకు తరలివచ్చి, క్యూ లైన్ లో నిలబడి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.పోలింగ్ కేంద్రం లో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి. శ్రీజ ఉదయం 10.00 గంటలకు తన ఓటు హక్కు వినియోగించుకున్నారు.



## తొలిసారి ఓటు హక్కు వినియోగించుకున్న యువతి





జ్యోతి నగర్ మే 13 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

గోదావరిఖని మార్కండేయ కాలనీ లోని కాకతీయ జూనియర్ కళాశాల పోలింగ్ కేంద్రంలో సోమవారం తొలిసారి సిరిమల్లె సిరి అనే యువతి మొదటిసారి తన ఓటు హక్కు వినియోగించుకు న్నారు. రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు ఆర్కర వేణుగోపాలరావు రామగుండంలో ఆదివారం ఓటు వేశారు

## తొలిసారి ఓటు హక్కు వినియోగించుకోవడం ఎంతో సంతోషంగా ఉంది ...పులి సంయుక్త



ఖమ్మం/వైరా మే 13 (అక్షరంన్యూస్)

తొలిసారిగా ఓటు హక్కు వినియోగించుకోవడం ఎంతో సంతోషంగా ఉందని పులి సంయుక్త తెలిపింది. సోమవారం వైరా మున్సిపాలిటీ పరిధిలోని బ్రాహ్మణపల్లి పాఠశాలలో యువత పెద్ద ఎత్తున ఓటు హక్కును వినియోగించుకునేందుకు తరలివచ్చారు. ఈ సందర్భంగా తొలిసారి ఓటు రావడంతో మొదటిసారి ఓటు వేసిన యువతి పులి సంయుక్త మాట్లాడుతూ ఎంతో సంతోషంగా ఉంది. ప్రజాస్వామ్యంలో రాజ్యాంగం కల్పించిన హక్కు ఓటు హక్కు అని అలాంటి ఓటు హక్కు వినియోగించుకోవడం మనందరి బాధ్యత అని తెలిపింది.

## మండలంలో ప్రశాంతంగా ముగిసిన పోలింగ్

- స్ట్రాంగ్ రూమ్ లోకి వెళ్లిన ఈవీఎంలు





రామగిరి (పెద్దపల్లి జిల్లా) మే 13 అక్షరం న్యూస్ ::

రామగిరి మండలంలో నాలుగవ దశ పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ సోమవారం ప్రశాంతంగా ముగిశాయి. ఓటర్లు తమ ఓటు హక్కును వివరించుకోవడానికి బారులు తీరారు. గడువు సమయానికి క్యూ లైన్ లో ఉన్న వారందరికీ అధికారులు ఓటింగ్ కు అవకాశం కల్పించారు. అనంతరం ఈవీఎంలను స్ట్రాంగ్ రూమ్ లోకి తరలించి అధికారులు భద్రపరిచారు. మండలంలోని గ్రామాల వారిగా ఓటింగ్ శాతం సెంటినరీ కాలనీలో 3875 ఓట్లకు గాను 1724 ఓట్లు పోలుగా 44 శాతం నమోదు, బేగంపేట, నవాబ్ పెట్ గ్రామంలో 3937 ఓట్లకు గాను 2879 ఓట్లు పోలవగా 73.1 శాతం, రామయ్య పల్లె గ్రామంలో 1213 ఓట్లకు గాను 881 పాలియె 72 శాతం, నాగేపల్లి గ్రామంలో 2037 ఓట్లకు గాను 1529 ఓట్లు పోలై 75 శాతం,సుందిళ్ల, ముత్యాల గ్రామంలో 2929 ఓట్లకు గాను 2157 పోలయ్ 74 శాతం, లదనాపూర్ గ్రామంలో 827 ఓట్లకు గాను 570 పోలై 68.92 శాతం, ఆదివారం పెట్ గ్రామంలో 1246 ఓట్లకు గాను 932 పోలై 75 శాతం. రాజాపూర్ గ్రామంలో 975 ఓట్లకు గాను 783 ఓట్లు పోలై 81 శాతం నమోదు, కలవచర్ల గ్రామంలో 4284 ఓట్లకు గాను 2999 ఓట్లు పోలై 70 శాతం నమోదు, లొంగదీసారం గ్రామంలో628 ఓట్లకు గాను 487 ఓట్లు పోలవగా 48 శాతం, రత్నాపూర్ గ్రామంలో 2924 ఓట్లకు గాను 1953 ఓట్లు పోలై 66.79 శాతం నమోదయింది. పోలి కేంద్రాల వద్ద రామగిరి పోలీస్ సిబ్బంది కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేశారు. వాలంటర్లు దివ్యాంగులను వృద్ధులను వీల్ చైర్ లో ఓటర్ కేంద్రానికి తరలించారు.. కలవచర్ల గ్రామంలో ఒకే పోలింగ్ బూత్ లో అధిక సంఖ్యలో ఓటర్లు ఉండడంతో ఎండలో ఓటర్సు ఇబ్బంది పడ్డారు.

## ఓటింగ్ సరళిని పరిశీలించిన బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ఈశ్వర్



రామగిరి (పెద్దపెల్లి జిల్లా) మే 13 అక్షరం న్యూస్ :

పెద్దపల్లి పార్లమెంటు బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ సోమవారం రామగిరి మండలంలోని సెంటనరీ కాలనీ వాణి స్కూల్లో పార్లమెంట్ ఎన్నికలు జరుగుతున్న సరళిని జడ్పీ చైర్మన్ పుట్ట మధు తో కలసి ఆయన పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల వద్ద బిఆర్ఎస్ నాయకులను ఆయన కలిసి ఓటింగ్ జరుగుతున్న వివరాలను, ఓటర్ స్పందనను అడిగి తెలుసుకున్నారు. అనంతరంపోలింగ్ కేంద్రాల వద్దకు వస్తున్న ఓటర్లను మీ అమూల్యమైన ఓటు కారు గుర్తుకు వేయాలని కోరారు.ఆయన వెంట బిఆర్ఎస్ నాయకులు పూదరి సత్యనారాయణ గౌడ్, మేదరబోయిన కుమార్ యాదవ్, వైస్ ఎంపీపీ కాపరబోయిన శ్రీదేవి భాస్కర్, మాజీ సర్పంచ్ అల్లం పద్మ తిరుపతి, వేగోళపు భాను గౌడ్, నాగెల్లి సాంబయ్య, దాసరి మల్లేష్, దామెర శ్రీనివాస్, బొడ్డు వినయ్, బుద్దే ఉదయ్, ఈసంపల్లి రమేష్, కేశవరావు, ఆకారపు రాజిరెడ్డి, శ్రావణ్, అరుణ, రమాదేవి తదితరులు ఉన్నారు.

# మెదక్ జిల్లాలో ప్రశాంతంగా ముగిసిన పోలింగ్





- సాయంత్రం 05.00 గంటల వరకూ మెదక్ పార్లమెంట్ నియోజవర్గం లో 71.33శాతం పోలింగ్
- సాయంత్రం 06.00 గంటల లోపు క్యూ లైన్ లో ఉన్న వారికి ఓటు వేసే అవకాశం...
- జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ రాజ్



మెదక్ బ్యూరో,మే 13(అక్షరం న్యూస్):

మెదక్ పార్లమెంటు నియోజకవర్గాల్లో . ఎన్నికల పోలింగ్ కు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయడంతో ఎలాంటి అవాంచనీయ ఘటనలు జరగకుండా పోలింగ్ సజావుగా ముగిసింది..ఉదయం 7 నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ నిర్వహన...కేంద్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు సాయంత్రం 6 గంటలలోపు పోలింగ్ స్టేషన్ల క్యూలైన్లలో ఉన్నవారికి ఓటు వేసే అవకాశం కల్పించినట్లు అధికారులు స్పష్టం చేశారు. ఎన్నికల పోలింగ్ ముగిసిన అనంతరం ఈవిఎం లను నర్సాపూర్ బీవిఆర్ ఐ టి కాలేజీ లో ఏర్పాటుచేసిన రిసెప్షన్ సెంటర్ కు తరలించి అక్కడ ఏర్పాటుచేసిన స్ట్రాంగ్ రూములో భద్రపరచనున్నారు.

సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం లోని సమావేశమందిరంలో లో ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ రూం నుంచి వెబ్ కాస్టింగ్ ద్వారా పోలింగ్ సరళిని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, జిల్లా అదనపు కలెక్టర్ వేంకటేశ్వర్లు పరిశీలించారు. పార్లమెంట్ ఎన్నికలు నిర్వహణలో భాగంగా పోలింగ్ ప్రక్రియ సక్రమంగా, సజావుగా నిర్వహించడంలో జిల్లా యంత్రాంగానికి సహకరించిన ఓటర్లకు, ప్రజలకు భాగస్వాములైన అధికార యంత్రాంగాన్ని ఆయన అభినందించారు. ఎన్నికల సమాచారం ఎప్పటి కపుడు ప్రచార మాధ్యమాల ద్వారా ప్రజలకు చేరవేసిన మీడియా ప్రతినిధులను ఆయన అభినందించారు.

# పోలింగ్ కేంద్రాలలో విస్తృతంగా పర్యటించిన జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ ప్రియాంక అల







భద్రాద్రి కొత్తగూడెంజిల్లా/కొత్తగూడెం/ మే13/అక్షరం న్యూస్ :

జిల్లాలో ఉదయం 7 గంటల నుంచి ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైందని, జిల్లాలో ప్రశాంతంగా ఎన్నికల పోలింగ్ ప్రక్రియ కొనసాగుటకు గాను జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల పోలింగ్ కేంద్రాలను విస్తృతంగా పరిశీలన చేశారు. కొత్తగూడెం నియోజకవర్గం వర్గ పరిధిలో జరుగుతున్న పోలింగ్ సరళిని ప్రత్యక్షంగా పర్యవేక్షించారు. కొత్తగూడెం నియోజకవర్గం పరిధిలోని లక్ష్మీదేవి పల్లి మండలం చాతకొండ మహిళా పోలింగ్ స్టేషన్ ను సందర్శించి అక్కడ ఏర్పాట్లును పరిశీలించారు. సింగరేణి ఉమెన్స్ కాలేజీలో ఏర్పాటు చేసిన మోడల్ పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి పోలింగ్ సరళిని పరిశీలించారు. ఓటర్లకు కల్పించిన సౌకర్యాలను అధికారులను అడిగి తెలుసు కున్నా రు. పోలింగ్ కేంద్రాల్లోకి సెల్ ఫోన్లు అనుమతి లేదని నిశితంగా పరిశీలించి పోలింగ్ కేంద్రంలోకి అనుమతించాలని అధికారులకు సూచించారు. అనంతరం పాల్వంచ మండలం లోని సిల్ క్యాంపస్, నవభారత్ ఎదురుగా72వ పోలింగ్ కేంద్రంలో కలెక్టర్ ఓటు హక్కును వినియోగిం చుకు న్నారు. అక్కడ ఓటర్లు ఏర్పాటు చేసిన ఏర్పాట్లపై అధికారులకు కొన్ని సూచనలు చేశారు. అనంతరం పోలింగ్ కేంద్రం వద్ద ఏర్పాటుచేసిన స్వీప్ సెల్ఫీ పాయింట్ వద్ద ఫోటో దిగారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విధిగా అందరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలిపారు. పాల్వంచ ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రం వద్ద ఏర్పాట్లు ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఎన్నికల పోలింగ్ ప్రక్రియలో ఏదైనా సమస్య తలెత్తినట్లయితే వెంటనే తమ దృష్టికి తేవాలని అధికారులను ఆదేశించారు. అనంతరం జగన్నాథపురం లో ల ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో సందర్శించారు. అక్కడ దివ్యాంగులు తమ ఓటు హక్కు వినియోగించుకోవడానికి వీలుగా పోలింగ్ కేంద్రాలకు తరలించడానికి ఏర్పాటు చేసిన వాహనాలను పరిశీలించారు. ఈ పర్యటన లో కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ విద్యా చందన, తాసిల్దార్లు,మున్సిపల్ కమిషనర్లు మరియు ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనను ప్రజలు వ్యతిరేకిస్తున్నారు

### మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య

జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) మే 13: కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన పేరుతో అధికారంలోకి వచ్చిన ఐదు నెలల్లోనే పూర్తిగా తెలంగాణ ప్రజల విశ్వాసం కొల్పోయిందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత పొన్నాల లక్ష్మయ్య ఆరోపించారు. సోమవారం మండలంలోని పొన్నాల స్వగ్రామం ఖిలాషాపూర్లో ఆయన సతీమణితో కలిసి ఓటు హక్కు వినియోగుంచుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో అయన మాట్లాడుతూమాయమాటలు, సాధ్యం కాని హామీలు ఇచ్చి రేవంత్ రేడ్డి సీఎం అయ్యారని విమర్శించారు.పాలనపై అనుభవం లేక నిర్లిప్తత, అహంకార దోరణి కారణంగా కాళేశ్వరం సాగు నీరు సముద్రం పాలై రైతుల పంటలు ఎండాయని, విద్యుత్ సమస్యలు ఉత్పన్న మయ్యాయన్నారు.రైతుల పంటలు చేతికొచ్చాక రైతుభరోసా ఇవ్వడం హాస్యాస్పదంగా ఉంద న్నారు.డిసెంబర్ 9న రూ 2 లక్షల రుణమాఫీ చేస్తామని తెలంగాణ రాష్టంలోని రైతులకు హామి ఇచ్చిన రేవంత్ రేడ్డి ప్రభుత్వం ఏర్పడి ఐదు నెలలైనా ఇప్పటికి అతీగతి లేదన్నారు. పదేళ్ల కేసీఆర్ పాలనలో ఆర్థిక, ఉపాధి, తలసరి ఆదాయం, సంక్షేమం, అన్ని రంగాల్లో రాష్ట్రం అగ్రబాగాన నిలిచిందన్నారు. 9 సార్లు ఎమ్మెల్యేగా, 5 సార్లు ఎంపీగా గెలిచిన కేసీఆర్ ను రేవంత్ రెడ్డి

తూలనాలడం అహంకారానికి నిదర్శనమన్నారు. కాంగ్రెస్, బీజేపీలపై ప్రజలకు నమ్మకం పోయిందని,రాబోయే కాలం బీఆర్ఎస్ పార్టీదే అని అన్నారు. లోక్ సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ కు మంచి ఫలితాలు రానున్నాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. సమావేశంలో బీఆర్ఎస్ నియోజక వర్గ ఇన్చార్జ్ వై కుమార్ గౌడ్ బీఆర్ఎస్ నాయకులు దొంగ మహిపాల్రెడ్డి, జిట్టె వీరస్వామి, కొడిదేటి శంకర్, కావటి యాదగిరి, ముప్పిడి శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# నర్సాపూర్ బీఆర్ఎస్ లీడర్ల కీచక పర్వం...!

**• సీనియర్ల పై జూనియర్ నాయకుల మెరుపు దాడీ**



మెదక్ బ్యూరో,నర్సాపూర్, మే13(అక్షరం న్యూస్):
మెదక్ జిల్లా నర్సాపూర్ మున్సిపాలిటీలోని బీఆర్ఎస్ లీడర్లు కీచకులుగా మారి, అదే పార్టీలోని కింది స్థాయి నాయకుల పై మెరుపు దాడులు చేస్తున్నారు. సాక్ష్యత్తు నియోజకవర్గం ప్రజాప్రతినిధి ఇంటికి పిలిపించి అడ్డగోలుగా పిడిగుద్దులు గుద్ది గుండాగిరి చేస్తున్నారు.మెదక్ జిల్లా నర్సాపూర్ మున్సిపాలిటీలోని ఎన్ జీ వో కాలనికి చెందిన శివయ్యగారి నరేందర్ రెడ్డి ఆవేదన ఇది... ఆదివారం రాత్రి పేరులో మొదటి అక్షరం సి.జీ, పి. బీ అనే ఇద్దరు కలిసి అతని పై దాడీ చేశారు... సొంత పార్టీలోనే ఉన్న క్రియాషీలంగా ఉన్న నరేందర్ రెడ్డిని కొట్టడమే కాకుండా...ప్రాణాలు తీస్తామని బెదిరింపులకు గురించేసినట్లు నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. నియోజకవర్గం ప్రజాప్రతికి దృష్టికి తీసుకపోయినా... స్పందన కరువైందని... దిక్కుతోచని పరిస్థితిలో రాత్రికి రాత్రే 300 మందితో ఆవుల రాజిరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు నరేందర్ రెడ్డి తెలిపారు...బీఆర్ఎస్ లీడర్లతో ప్రాణహాని ఉందని... నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.

## నియోజకవర్గం లోని పోలింగ్ కేంద్రాలను సందర్శించిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బలరాం నాయక్



వరంగల్ జిల్లా/ నర్సంపేట డివిజన్/ మే 13 అక్షరం న్యూస్/
మహబూబాద్ పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ నర్సంపేట నియోజకవర్గం లోనీ ఇటుకలపెల్లి ,ముత్తొజిపేట, నర్సంపేట ,బుదరావు పేట, మంగళ వారి పేట లో పోలింగ్ సరల్ని నర్సంపేట పట్టణ నియోజకవర్గ జిల్లా నాయకులతో కలిసి పరిశీలించడం జరిగింది. పోలింగ్ సరళి అద్భుతంగా కొనసాగుతుందని కాంగ్రెస్ పార్టీ పట్ల ప్రజలు అభిమానంతో ఆశీర్వదిస్తున్నారని అత్యధిక మెజారిటీతో తాను గెలవబోతున్నానని రాహుల్ గాంధీ దేశానికి ప్రధాని కాబోతున్నారని ఆశాభావం వ్యక్తం చేశారు. పార్లమెంట్ నియోజకవర్గం లో కార్యకర్తలు నాయకులు అద్భుతంగా పనిచేస్తున్నారని వారి పనితీరుకు ఈ ఎన్నికే నిదర్శనం అని నాన్ ఏజెన్సీ ప్రాంతంలో 6 గంటల వరకు ఏజెన్సీ ప్రాంతంలో నాలుగు గంటల వరకు సమయం ఉన్నందున కార్యకర్తలు ప్రతి ఓటర్ను బూతుకు చేర్చి ఓటింగ్ చేయించాలని చెప్పి కోరారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా కమిటీ పార్టీ అధికార ప్రతినిధి, నియోజకవర్గ కన్వీనర్ తక్కల్లపల్లి రవీందర్రావు మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్, ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షులు ఓర్సు తిరుపతి నర్సంపేట మండల అధ్యక్షులు బానోతు లక్ష్మణ్ నాయక్ ఎన్ఎస్ యూ ఐ జిల్లా అధ్యక్షులు అఖిల్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రశాంతమైన వాతావరణంలో పోలింగ్

**• రామగుండం సిపి శ్రీనివాస్**



పెద్దపల్లి ప్రతినిధి మే 13 అక్షరం న్యూస్

రామగుండం పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్, ఐపిఎస్(ఐజి) గారు రామగుండం పోలీస్ కమీషనరేట్ పెద్దపల్లి జిల్లా మంథని నియోజకవర్గం లోని మంథని లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, రామగుండం నియోజకవర్గం గోదావరిఖని లోని సింగరేణి ట్రైనింగ్ సెంటర్, పెద్దపల్లి నియోజకవర్గం పరిధిలోని పెద్దపల్లి పట్టణం లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని, మంచిర్యాల జిల్లాలోని చెన్నూర్ నియోజకవర్గం లోని మావోయిస్టు ప్రభావిత ప్రాంతం కోటపల్లి పోలీస్ స్టేషన్ పరిధి పంగిడి సోమారం లోని స్కూల్, చెన్నూర్ పట్టణ కేంద్రం లోని ప్రభుత్వ స్కూల్, బెల్లంపల్లి నియోజకవర్గం లోని బెల్లంపల్లి పట్టణంలోని బజారు ఏరియా లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను, రామన్ పల్లి వద్ద ఉన్న అంతరాష్ట్ర సరిహద్దు చెక్ పోస్ట్ ను పోలీస్ అధికారులతో కలిసి సందర్శించి, విధి నిర్వహణలో ఉన్న అక్కడి పోలీస్ అధికారులకు, సిబ్బందికి ఎన్నికల నిర్వహణ, పోలింగ్ తరువాత పోలింగ్ పరికరాలను కౌంటింగ్ కేంద్రాలకు తరలింపు గురించి పలు ఆదేశాలు సూచనలు చేశారు.

ఈసందర్బంగా సీపీ మాట్లాడుతూ....రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలో పోలింగ్ అనేది ప్రశాంతమైన వాతావరణంలో జరుగుతున్నాయి. ఎన్నికలు ప్రశాంతమైన వాతావరణంలో నిర్వహించేందుకు ఎలాంటి అవాంఛనియా సంఘటనలు, గోడవలు జరగకుండా పటిష్టమైన భద్రత ఏర్పాట్లు చేయడం జరిగింది. ప్రజలు అందరు పోలీస్ వారి సూచనలు పాటిస్తూ పోలీస్ వారికీ సహకరించడం జరుగుతుంది. ప్రజలు అందరు వచ్చి తమ ఓటు హక్కును స్వేచ్ఛాయుతంగా వినియోగించుకోవాలి పోలీస్ సిబ్బంది వారికి భద్రత కల్పిస్తూ, పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టడం జరిగింది అని సీపీ తెలిపారు. మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలలోసెల్ ఫోన్ సిగ్నల్ లేని ప్రాంతాలలో సాటిలైట్ ఫోన్ లను ఉపయోగించడం జరుగుతుంది, ప్రాణహిత పరివాహక ప్రాంతంలో, ఫెర్రి పాయింట్స్ వద్ద, పోలింగ్ బూత్ ప్రాంతాలలో డ్రోన్ కెమెరా తో నిరంతర పర్యవేక్షణ, నిఘా కొనసాగుతుందని, స్పెషల్ పార్టీ, గ్రేహౌండ్స్ పార్టీ లతో ఏరియా డామినేషన్, కూబింగ్ లు నిర్వహించడం జరుగుతుంది అని సీపీ తెలిపారు.

సిపి గారి వెంట స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు గోదావరిఖని ఏసీపీ రమేష్ , జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు, బెల్లంపల్లి ఏసీపీ రవి కుమార్, మంచిర్యాల ఏసీపీ ప్రకాష్, టాస్క్ ఫోర్స్ ఏసీపీ మల్లారెడ్డి, గోదావరిఖని 1 టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్ర సేన్, మంథని సీఐ వెంకటేశ్వర్లు, పెద్దపల్లి సీఐ కృష్ణ, చెన్నూర్ రూరల్ సీఐ సుధాకర్, చెన్నూర్ టౌన్ సీఐ రవీందర్, బెల్లంపల్లి టౌన్ ఇన్స్పెక్టర్ దేవయ్య, రూరల్ సీఐ అఫ్జలొద్దీన్ ,ఎస్ఐ లు పాల్గొన్నారు.


# ఓటింగ్ సరళి పరిశీలించిన ఎంపీ అభ్యర్థి నీలం మధు



మెదక్ బ్యూరో, నర్సాపూర్, మే 13(అక్షరం న్యూస్):
నర్సాపూర్ నియోజకవర్గంలో మెదక్ పార్లమెంట్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ తో పాటు, మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్,నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి,మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి,లతో కలిసి పలు పోలింగ్ సెంటర్లను సందర్శించారు. ఆయా సెంటర్లలో ఓటింగ్ సరళిని పరిశీలించారు. ఓటింగ్ జరుగుతున్న తీరుతెన్నుల గురించి అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా నీలం మధు గెలుపుపై ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టీపిసిసి రాష్ట్ర నాయకులు రవీందర్ రెడ్డి, సుహాసిని రెడ్డి, శేషసాయి రెడ్డీ, మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ గుప్తా నర్సాపూర్ పట్టణ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, నర్సాపూర్ బ్లాక్ అధ్యక్షులు రిజ్వాన్, మండల అధ్యక్షులు మల్లేష్, నర్సాపూర్ ఎన్ జీ వో కాలనీ నరేందర్ రెడ్డి, నర్సాపూర్ మండల మైనారిటీ సెల్ అధ్యక్షులు అజ్మత్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# లింగాపూర్ లో ఓటు హక్కు వినియోగించుకున్న సంధ్య





జ్యోతి నగర్ మే 13 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్
అంతర్గాం మండలం లింగాపూర్ గ్రామంలోని 36వ భూత్ లో బిజెపి రామగుండం ఇన్చార్జ్ సంధ్యారాణి సోమవారం పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గం ఎన్నికల్లో తన ఓటు హక్కుని వినియోగించుకున్నారు., రామగుండం నియొజకవర్గంలోని అన్ని భూత్ సెంటర్లలో ఓటింగ్ సరళిని రామగుండం బిజేపి ఇంచార్జ్ కందుల సంధ్యారాణి.. పరిశీలించారు.

## పోలింగ్ ప్రశాంతం

**• ఎన్నికలు ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించడంలో సహకరించిన ప్రతి ఒక్కరిక అభినందనలు :**

**• కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల...**



భద్రాద్రి కొత్తగూడెంజిల్లా /కొత్తగూడెం/మే13/అక్షరం న్యూస్ :
పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగియడం పట్ల జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల హర్షం వ్యక్తం చేశారు. పార్లమెంట్ ఎన్నికల షెడ్యూల్ విడుదలైన మార్చి 16 నుండి, నోటిఫికేషన్ ఏప్రిల్ 18 నాటి నుంచి మే 13 పోలింగ్ ప్రక్రియ ముగిసే వరకు ఎన్నికల నిర్వహణలో జిల్లా ప్రజల సహాయ, సహకారాలు భాగస్వామ్యం మరువలేనిదని ఆమె పేర్కొన్నారు. ఎన్నికలు ప్రశాంతంగా సజావుగా నిష్పక్షపాతంగా నిర్వహించడంలో సహకరించిన ప్రతి ఒక్కరికి ఆమె అభినందనలు తెలియజేశారు. తీవ్రవాద ప్రభావిత ప్రాంతమైన జిల్లాలో శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహించడం ఎంతో అభినందనీయమని,ఎన్నికల నిర్వహణలో భాగస్వాములైన అధికారులకు, అనధికారులకు, జిల్లా ప్రజలకు, పాత్రికేయులకు జిల్లా కలెక్టర్ కృతజ్ఞతలు తెలియజేశారు.

# స్వగ్రామంలో ఓటు వేసిన జడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ), మే 13:
పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ సోమవారం జరుగగా రాష్ట్ర యువజన నాయకులు, లింగాలఘనపురం జడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి తన స్వగ్రామం అయిన రఘునాథపల్లి మండలంలో ని మాదారం గ్రామంలో తన ఓటు వేశారు. ఈసందర్భంగా పోలింగ్ సరళిని పరిశీ లించి కార్యకర్తలను ఉత్తేజ పరిచారు. ఈకార్యక్రమంలో మాదారం గ్రామ మాజీ సర్పంచ్ గుడి రాంరెడ్డి, మహమ్మద్ అస్లాం, ఆరూరి శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# దేశ భవిష్యత్తు కోసం ఓటును వినియోగించుకున్న ఓటర్లకు ధన్యవాదాలు

**- కాంగ్రెస్ ,సిపిఐ నాయకులు ..**



భద్రాద్రి కొత్తగూడెంజిల్లా/కొత్తగూడెం/మే13/అక్షరం న్యూస్ :
ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలు ఎన్నడు లేని విధంగా ఎండను సైతం తట్టుకుంటూ ఓటు వేయడానికి వచ్చిన ఓటర్లకు సిపిఐ కాంగ్రెస్ నాయకులు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం కాంగ్రెస్ ,సిపిఐ నాయకులు ఎండి రజాక్ , కంచర్ల జమలయ్య, బోయినపల్లి సురేష్, ఫహీం దాదా, వెంకన్న మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కువ శాతం ఓట్లు నమోదు అవ్వడం ఇండియా కూటమికి శుభ పరిమాణం అని దేశంలో మార్పు రాబోతుందని దీని ద్వారా సంకేతాలు కనబడుతున్నాయని, దేశం కోసం ప్రాణం త్యాగం చేసిన కుటుంబం నుండి రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అవ్వడం తధ్యమని, కార్మికుల పేదల హక్కులు సాధించాలన్న, ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు న్యాయం జరగాలన్న, ప్రతి ఏటా నిరుద్యోగులకు జాబ్ క్యాలెండర్ రావాలంటే కేంద్రంలో ప్రభుత్వం స్థాపించాలని వారు అన్నారు, దేశ భవిష్యత్తు కోసం ఓటును వినియోగించుకున్న ఉమ్మడి ఖమ్మం జిల్లా ఓటర్లకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్ , హరి సింగ్ ,రంగారావు, జానీ బాయ్, శ్రీనివాస్ పెంట్ రెడ్డి, సత్యరాజ్ ,గుత్తుల శ్రీనివాస్, రామ్ చందర్ , సారంగపాణి, కొమురయ్య, కొత్తూరు రవి, మోహన్, రవి,ఖయ్యూం, నజీర్, , కుమార్ ,సతీష్, సాయిలు, బోలా సింగ్, కనుకుంట్ల శ్రీను, రసూల్, జావిద్,అజీజ్, సమ్మయ్య, సంపత్, రాజశేఖర్, పవన్ , గురుమూర్తి,రాహుల్ రెడ్డి, రఫీ, శివ,పవన్, భాష ,పురుషోత్తం ,హన్ను, మహేష్, నరసింహ,తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా ఎంపీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్, రఘురాం రెడ్డి ల కు ఓట్లేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదములు...


**డిసిసిబి డైరెక్టర్ మాజీ జడ్పిటిసి మేకల మల్లిబాబు యాదవ్**





ఖమ్మం/తల్లాడ మే 13 (అక్షరంన్యూస్)
దాదాపు నెల రోజుల నుండి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థులు పోరిక బలరాం నాయక్, రామ సహాయం రఘురాం రెడ్డి మద్దతుగా ప్రచారం చేసి, కృషిచేసి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఓటు హక్కు వినియోగించుకున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుకుంటున్నామని డిసిసిబి డైరెక్టర్, కామేపల్లి మాజీ జడ్పిటిసి మేకల మల్లిబాబు యాదవ్ తెలిపారు. ఈరోజు జరిగిన పోలింగ్ నేపథ్యంలో కుటుంబంతో సహా తన స్వగ్రామంలో మల్లి బాబు యాదవ్ ఓటు వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా పాత్రికేయుల సమావేశంలో మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ గెలుపు తథ్యమని, ఇన్నాళ్లు మేము చేసిన కృషికి జూన్ 4వ తారీఖున ఫలితం రాబోతుందని, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు తెలంగాణ వ్యాప్తంగా క్లీన్ స్వీప్ చేయబోతుందని, భారతదేశానికి రాహుల్ గాంధీ ప్రధాని కాగలరని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈసారి ఓటర్లు తమకు తాముగా స్వచ్ఛందంగా చైతన్యమై ఓట్లు వేశారని, పోలింగ్ శాతం పెరిగిందని తెలిపారు. రాబోయే రోజులలో కాంగ్రెస్ పార్టీ హయాంలో మేనిఫెస్టిలో ప్రకటించిన విధంగా ప్రతి పథకాన్ని అమలు చేయడం జరుగుతుందని, ముఖ్యంగా బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీలు కాంగ్రెస్ పార్టీకి భారీ ఎత్తున ఓట్లు వేశారని, ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమలో మత్స్య శాఖ సొసైటీ అధ్యక్షులు మేకల మల్లికార్జునరావు, భూక్య నాగేంద్రబాబు, జాటోత్ రా మ పరిమిశెట్టి సాంబయ్య మంగ్య, దాసరి గురేషు,చెన్నబోయిన రామారావు ఉబ్బని రాములు, నాతి బ్రహ్మం వాంకుడోత్ బాలాజీ, గుగులోతు రవి కురుసం రవి, గుగులోతు మంగ సత్తి చిట్టిబాబు చల్ల మల్లయ్య, గుగులోతు కృష్ణ గుగులోతు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబ సమేతంగా ఓటు వేసిన బీపీ నాయక్..



ఖమ్మం/ వైరా మే 13 (అక్షరంన్యూస్)
బోనకల్: లోక్ సభ ఎన్నికల్లో భాగంగా స్థానిక మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బీపీ నాయక్, కుటుంబ సమేతంగా వచ్చి ఓటు హక్కును వినియోగించుకున్నారు. మండల కేంద్రం లోని పోలింగ్ కేంద్రాలను సందర్శించి ఓటింగ్ సరళిని గూర్చి అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరూ ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు.

# ఎన్ టి పి సి లో ఓటు హక్కు వినియోగించుకున్న పలువురు







జ్యోతి నగర్ మే 13 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

రామగుండం అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో జరిగిన పార్లమెంట్ ఎన్నికలు సోమవారం ఉదయం నుండి సాయంత్రం వరకు ప్రశాంతంగా కొనసాగాయి. ఓటు హక్కును స్థానిక ప్రజలతో పాటు పలువురు ప్రముఖులు వినియోగించుకున్నారు. అనేక పోలీస్ స్టేషన్లలో అసెంబ్లీ ఎన్నికల మాదిరిగా లైన్లో కనిపించలేదు. ఓటర్లు మందకొడిగా పోలింగ్ సెంటర్ లకు తరలి వచ్చారు. ఎస్సీ జాతీయ కమిషన్ సభ్యుడు వడ్డేపల్లి రామచందర్ ఓటు హక్కును వినియోగించుకోవడం ఢిల్లీ నుండి కుటుంబ సమేతంగా వచ్చి స్థానిక ఎన్ టి పి సి దీప్తి మహిళా సమితి లో గల 56 వ పోలింగ్ కేంద్రంలో తన ఓటు హక్కును వినియోగించుకున్నాడు, అదేవిధంగా జిల్లా అదనపు కలెక్టర్ రామగుండం అసెంబ్లీ సెగ్మెంట్ సహాయ ఎన్నికల అధికారి జే అరుణశ్రీ తమ ఓటు హక్కును దీప్తి మహిళా సమితి 56వ పోలింగ్ కేంద్రంలో వినియోగించుకుంది

### 95 సంవత్సరాలు వృద్ధురాలు..

గౌతమి నగర్ కాలనీకి చెందిన 95 సంవత్సరాల కుక్కరపు శంకరమ్మ పార్లమెంటు ఎన్నికల్లో స్వయంగా నడుచుకుంటూ వచ్చి తన ఓటు హక్కును వినియోగించుకుంది, ఇప్పటివరకు జరిగిన అన్ని ఎన్నికల్లో ఒక్కసారి కూడా తప్పిపోకుండా ఓటు ఉన్నట్లు తెలిపారు

### ఉత్సాహంగా పాల్గొన్న యువ ఓటర్లు...

రామగుండం అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో పార్లమెంట్ ఎన్నికల్లో నూతనంగా 5412 మంది యువ ఓటర్లకు ఓటు హక్కు లభించగా ఓటు హక్కు వినియోగించుకునేందుకు ఉత్సాహంగా తరలివచ్చారు స్థానిక పోలింగ్ బూతుల వద్ద యువ ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకున్నారు, ఈ సందర్భంగా యువ ఓటర్లు కోలేటి శ్రీనిధి, కందుకూరి మాట్లాడుతూ తొలిసారి ఓటు వినియోగించుకోవడం సంతోషంగా ఉందని అన్నారు,

### ఓటు కోసం తరలివచ్చిన మహిళలు..

పార్లమెంట్ ఎన్నికల్లో తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు పోలింగ్ బూత్ వద్దకు టౌన్ షిప్ కు చెందిన మహిళలు కలిసికట్టుగా వచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకున్నామని ఎన్టిపిసి పెర్మనెంట్ టౌన్షిప్ మహిళలు తెలిపారు స్థానిక కార్పొరేటర్ కొలిపాక సుజాత మాట్లాడుతూ ఓటు హక్కు వినియోగంలో మహిళలు చైతన్యవంతంగా ముందుకు వస్తున్నారు అని అన్నారు .

# ఓటు హక్కు వినియోగించుకున్న కాంగ్రెస్ అభ్యర్థి రఘురాం రెడ్డి









ఖమ్మం/ తల్లాడ మే 13 (అక్షరంన్యూస్)

ఖమ్మం: కాంగ్రెస్ ఖమ్మం లోక్ సభ అభ్యర్థి రామ సహాయం రఘురాం రెడ్డి తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. సోమవారం మహబూబాబాద్ మండలం మాదాపురం గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాల పోలింగ్ కేంద్రం(బూత్ నంబర్ 282) లో ఓటేశారు.

### పలు పోలింగ్ కేంద్రాల సందర్శన..

ఖమ్మం నగరంలోని నృసింహస్వామి దేవాలయానికి సోమవారం ఉదయం వెళ్లి.. రామ సహాయం రఘురా%శీ% రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం 57 వ డివిజన్ లోని పోలింగ్ కేంద్రాన్ని సందర్శించారు. ఆ తర్వాత బొక్కలగడ్డ, సుందరయ్య నగర్, శ్రీనివాస నగర్, ముస్తఫా నగర్, తుమ్మల గడ్డ, మామిళ్ళగూడెం, వీడివోస్ కాలనీ, బల్లేపల్లి, పాండురంగాపురం, రఘునాథపాలెం మండలం మంచుకొండ, ఈర్లపూడి, వీవీ. పాలెం, చింతకాని మండలం పొద్దుటూరు, చింతకాని, బోనకల్ మండలం రావినూతల, జానకీ పురం, వైరా మండలం పాలడుగు వైరా, రెబ్బవరం, తల్లాడ, ఏన్కూరు మండల కేంద్రాలు, జూలూరు పాడు మండల%శీ% పడమటి నరసింహాపురం పోలింగ్ సెంటర్లను సందర్శించారు.

### ఎన్నికల నియమావళిని పాటిస్తూ..

మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఆయా కేంద్రాల్లో పోలింగ్ సరళని పరిశీలించారు. ఆయన వెంట వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, నాయకులు బొర్రా రాజశేఖర్, టీపీసీసీ కార్యదర్శి కట్ల రంగారావు, మిట్టపల్లి నాగి తదితరులు ఉన్నారు.

## ఓటు హక్కు వినియోగించుకున్న డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క దంపతులు..



ఖమ్మం/ తల్లాడ మే 13 (అక్షరంన్యూస్)

మధిర మున్సిపాలిటీలోని యువ ఆదర్శ్ పోలింగ్ కేంద్రంలో పోలింగ్ బూత్ నెంబర్ 178 సుందరయ్య నగర్ లో తమ ఓటు హక్కును డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క దంపతులు మరియు వారి కుమారుడు సూర్య విక్రమాదిత్య వినియోగిచుకున్నారు.

## ఇండియా కూటమి అభ్యర్థికి సహకరించిన వారికి కృతజ్ఞతలు .. నున్నా నాగేశ్వరరావు

**వివిధ బూత్ లను పరిశీలన చేసిన సిపిఎం జిల్లా నాయకత్వం...**



ఖమ్మం/ తల్లాడ మే 13 (అక్షరంన్యూస్)

సోమవారం జరిగిన ఖమ్మం పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ఖమ్మం నగరంలో వివిధ ఎన్నికల బూత్ లను సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, నాయకులు యర్రా శ్రీకాంత్, వై విక్రమ్ పరిశీలన చేసారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ ఇండియా కూటమి భాగంగా ఖమ్మం కాంగ్రెస్ అభ్యర్థి విజయానికి కృషి చేసిన సిపిఎం పార్టీ శ్రేణులకు, కూటమి అభ్యర్థికి మద్దతుగా నిలిచిన వివిధ పార్టీల కార్యకర్తల కు, పార్లమెంటు వ్యాప్తంగా ఖమ్మం కాంగ్రెస్ అభ్యర్థి రఘురామ్ కు ఓట్లు వేసి ప్రజలందరికీ సిపిఎం ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు కృతజ్ఞతలు తెలిపారు.

## ఓటు హక్కు వినియోగించుకున్న కాలే కుటుంబ సభ్యులు



మద్నూర్ / మే 13 (అక్షరం న్యూస్ - కామారెడ్డి )

మద్నూర్ మండలం సోనాల గ్రామానికి చెందిన కాలే కుటుంబ సభ్యులు ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారు. సోమవారం రోజున ప్రసన్ జిత్ కాలే కుటుంబ సభ్యులు ముంబయి, హైదరాబాద్ నుండి వచ్చి స్వంత గ్రామానికి వచ్చి పోలింగ్ బూత్ కేంద్రానికి వచ్చి ఓటు వేయడం జరిగింది. బీజేపీ పార్టీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ ప్రసన్ జిత్ మాట్లాడుతూ జహీరాబాద్ ఎంపీ గా బిబి పాటిల్ భారీ మెజారిటీతో గెలుపొందటం జరుగుతుందని తెలిపారు. బిబి పాటిల్ గత 10 సంవత్సరాల కాలంలో గ్రామాలకు మహర్దాషాలు ఏర్పడటానికి నూతన బిటి రోడ్డులు వేసి గ్రామాలకు, గ్రామ ప్రజలకు సౌకర్యాలు, సదుపాయాలు కలుగటం జరిగిందని తెలిపారు. ప్రజలు కూడా బిబి పాటిల్ అభివృద్ధి కు ఆకర్షతులై ప్రజలు బీజేపీ పార్టీకి మొగ్గు చూపడం జరుగుతుందని తెలిపారు. ప్రసన్ జిత్ బిబి పాటిల్ విజయం కోసం ఒక వారం నుండి ఉమ్మడి మండలాల్లో ప్రచారా బాధ్యతలు నిర్వహించడం విశేషం.

## పోలింగ్ కేంద్రల వద్ద ఓటింగ్ సరళిని పరిశీలించిన ఖమ్మం బీజేపీ ఎంపీ అభ్యర్థి తాండ్ర. వినోద్ రావు





ఖమ్మం/ తల్లాడ మే13 (అక్షరంన్యూస్)

తల్లాడ మండల బీజేపీ నాయకులు కార్యకర్తలతో కలిసి ఓటింగ్ జరిగే కేంద్రాల ను పరిశీలించిన బీజేపీ ఎంపీ అభ్యర్థి తాండ్ర. వినోద్ రావుతల్లాడ : తల్లాడ ప్రభుత్వ పాఠశాల లో జరుగుతున్న పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ కేంద్రల వద్ద ఖమ్మం బీజేపీ ఎంపీ అభ్యర్థి తాండ్ర. వినోద్ రావు మండల, స్థానిక బీజేపీ నాయకులతో కలిసి పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఓటింగ్ పోలింగ్ ఎంత అయింది వాటి వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.తన విజయం కోసం పనిచేస్తున్న మండల నాయకులను కార్యకర్తలను అభినందించారు. ఈ కార్యక్రమం లో బీజేపీ మండల అధ్యక్షులు ఆపతి. వెంకట రామారావు,జిల్లా బీజేపీ నాయకులు మాజీ వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ ధూపాటి. భద్ర రాజు,జిల్లా కార్యవర్గ సభ్యులు చల్లా. నాగులు, బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి గాదె.క్రిష్ణ రావు, బీజేపీ మండల యూత్ నాయకులు ధూపాటి. నరేష్ రాజు,చాల్లా. వెంకటి, కిరణ్, తమ్మిశెట్టి. క్రిష్ణ, పెరిక. కిరణ్,తదితరులు పాల్గొన్నారు.

## స్పృహ తప్పి పడిపోయిన యువకుడికి చికిత్స అందించి రక్షించిన మేయర్



.జ్యోతి నగర్ మే 13 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

తీవ్రమైన ఎండ వేడి తో స్పృహ తప్పి రోడ్డుపై పడిపోయిన యువకుడి ని అదే రోడ్డు వెంట వెళ్తున్న రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్ వెంటనే యువకుడికి ప్రాథమిక చికిత్స అందించి కాపాడారు. సోమవారం సాయంత్రం ఎన్ టి పి స పరిధిలోని రెండవ డివిజన్లో సతీష్ అనే యువకుడు బైక్ పై వెళుతుండగా అకస్మాత్తుగా స్పృహ తప్పి రోడ్డుపై పడిపోయాడు. అదే కాలనీలో పర్యటిస్తున్న మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ బంగి అనిల్ కుమార్, కార్పొరేటర్ ఎన్వి రమణారెడ్డిలు గమనించి వెంటనే యువకుడికి ప్రాథమిక చికిత్స అందించారు, నగర పాలక సంస్థ మేయర్ వృత్తిరీత్యా గోదావరిఖనిలో ప్రముఖ వైద్య నిపుణులు, యువకుడు రోడ్డుపై పడిపోయిన సమయంలో మేయర్ అందుబాటులో ఉండడంతో అతడు వెంటనే కోలుకునే విధంగా వైద్యం అందించి రక్షించాడని కాలనీవాసులు తెలిపారు

## మోపెడ్‌పై నుంచి పడి వ్యక్తి మృతి



రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /మే -13(అక్షరం న్యూస్ )

మోపెడ్ అదుపుతప్పి రోడ్డు పై పడి వ్యక్తి మృతిచెందాడు. ఈ సంఘటన ముస్తాబాద్ మండలంలోని తూర్కపల్లి గ్రామంలో చోటు చేసుకుంది ముస్తాబాద్ ఎస్ ఐ శేఖర్ రెడ్డి తెలిపిన వివరాల మేరకు తూర్కపల్లి గ్రామానికి చెందిన అంకని బీమయ్య (56) తన మోపెడ్ (టీవీఎస్ ఎక్సెల్)పై పొలం వద్దకు వెళ్లి తిరిగి వస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు రోడ్ పై పడి మృతి చెందాడని తెలిపారు. మృతుని కుమారుడు అంకని సాయి కుమార్ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని విచారణ ప్రారంభించినట్లు ఎస్ ఐ తెలిపారు

## ఓటు హక్కు వినియోగించుకున్న వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతరాములు..



ఖమ్మం/వైరా మే 13 (అక్షరంన్యూస్)

పార్లమెంట్ ఎన్నికల లో భాగంగా సోమవారం వైరా మున్సిపాలిటీ లో కుటుంబ సమేతంగా ఓటుకు వినియోగించుకున్న మున్సిపల్ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు మిత్ర బృందం

# ఓటుకు నేను సైతం అన్న వృద్ధురాలు





## ఓటర్ మహోత్సవంలో భారీగా పాల్గొంటున్న ఓటర్లు



ఓదెల/పెద్దపల్లి మే 13(అక్షర న్యూస్) ఓదెల మండలంలోని దాదాపు 40 పోలింగ్ బూతులలో 35274 ఉండగా సోమవారం సార్వత్రిక పార్లమెంట్ ఎన్నికల్లో 40 పోలింగ్ బూతులలో దాదాపు 25279 ఓట్లు కూలవగా అందులో. 12811 మంది పురుషులు 12 468 మంది మహిళలు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారని మొత్తం మండలంలో 40 బూతుల్లో 71.66% ఓట్లు పోలైనట్టు అధికారులు తెలిపారు అదేవిధంగా రెండు గ్రామాలలో 171. 176 పోలింగ్ బూతులలో ఈవీఎంలు అర్ధగంటసేపు మొరాయించడంతో ఓటర్లకు కాస్త ఇబ్బంది కలిగింది వెంటనే అధికారులు స్పందించి మొరాయించిన ఈవీఎంలను తొలగించి వాటి స్థానంలో పనిచేసి ఈవీఎంలను సమకూర్చి ఓట్లు సవ్యంగా జరిగేలా చర్యలు తీసుకున్నారు .అదేవిధంగా పొత్కపల్లి గ్రామంలో నేను సైతం ఓటు వేస్తానని ఓటు హక్కు వినియోగించుకున్న 80 సంవత్సరాల వృద్ధురాలు ఈ నేపథ్యంలో అడిషనల్ కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్ తాసిల్దార్ బి యాకన్న తో కలిసి కొలనూర్ గ్రామంలో జరుగుతున్న ఎన్నికల సరళిని పరిశీలించారు అనంతరం ఓట్లతో మాట్లాడి ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరారు ఈ నేపథ్యంలో పెద్దపెల్లి ఏసిపి గజ్జి కృష్ణ యాదవ్ గుంపుల గూడెం చానకొండ గ్రామాలతో పాటు పలు గ్రామాలలో జరుగుతున్న పోలింగ్ కేంద్రాలలో ఎన్నికల సరళిని పరిశీలించి శాంతిభద్రతల పరిరక్షణ పరిశీలించారు అనంతరం ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కు నిర్వహించుకోవాలని పిలుపునిచ్చారు

మండలంలో పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పొత్కపల్లి ఎస్ఐ అశోక్ రెడ్డి అన్ని చర్యలు తీసుకున్నారు అదేవిధంగా ఎన్నికల సరళిని పరిశీలించేందుకు ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి పలు గ్రామాలలో పోలింగ్ బూత్లను సందర్శించి పోలింగ్ జరుగుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు.

## రఘునాథపల్లిలో నేషనల్ హైవే పై ఘోర రోడ్డు ప్రమాదం

### ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురి దుర్మరణం

### ఇద్దరికి తీవ్ర గాయాలు



జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ), మే 13: ఓటు వేయకుంటే సచ్చిన వారితో సమానమని... భావించే పాత తరం నానుడిని నమ్మి.. తాము జీవనో పాధి కోసం నివాసముంటున్న ప్రదేశం నుండి సుమారు వంద కిలోమీటర్ల దూరంలో...తమ స్వగృహం వద్ద ఉన్న ఓటు హక్కును వినియోగించుకోవడానికి ద్విచక్ర వాహనంపై బయలు దేరిన భార్య భర్తలతో పాటు పదేళ్ల కుమారుడిని రోడ్డు ప్రమాద రూపంలో మృత్యువు కబళించిన సంఘటన జనగామ జిల్లా రఘునాథపల్లి మండల కేంద్రంలోని వరంగల్-హైదరాబాద్ జాతీయ రహదారిపై సోమవారం చోటు చేసుకుంది. రోడ్డు ప్రమాదంలో వరంగల్ ఎస్ఆర్ఆర్ తోటకు చెందిన టేకులపల్లి రవిందర్(35), టేకులపల్లి జ్యోతి (32), టేకులపల్లి భవిష్ (10) మృతి చెందారు. సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి..వరంగల్ ఎస్ఆర్ఆర్ తోటకు చెందిన టేకులపల్లి రవిందర్ కుటుంబ సభ్యులతో యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ లో గత అయిదు సంవత్సరాల నుండి చిరు వ్యాపారం చేసుకుంటూ జీవనోపాధి పొందుతున్నాడు. పెద్ద కుమారుడు పార్టును ఇంటి ఇంటి వద్దనే ఉంచి లోకసభ ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకోవడానికి బీబీనగర్ నుండి ద్విచక్ర వాహనంపై రవీందర్ తన భార్య జ్యోతి తో పాటు చిన్న కుమారుడు భవిష్ తో కలిసి వరంగల్ ఎస్సార్ ఆర్ తోట కు బయలుదేరారు, ఈ క్రమంలో రఘునాథపల్లి మండల కేంద్రంలో ని జాతీయ రహదారిపై ఉన్న మొబైల్ టిఫిన్ సెంటర్లో టిఫిన్ చేస్తుండగా హైదరాబాదు నుండి వరంగల్ వైపు వెళ్తున్న ఆర్టీసీ రాజధాని ఎక్స్ ప్రెస్ బస్సు ఢీ కొట్టింది, ఈ ఘటనలోటేకులపల్లి రవీందర్(34) టేకులపల్లి జ్యోతి(31) టేకులపల్లి భవిష్ ( 11) మృతి చెందారు,రవీందర్, జ్యోతి అక్కడికక్కడే మృతిచెందగా తీవ్రంగా గాయపడిన భవిష్ ను చికిత్స నిమిత్తం వరంగల్ ఎంజీఎం కు తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు, మండలంలోని సోమయ్య కుంట తండాకు చెందిన టిఫిన్ సెంటర్ నిర్వాహకులు శ్రీకాంత్, చింటూ లకు తీవ్ర గాయాలయ్యాయి ఆర్టీసీ బస్సు డ్రైవర్ నిర్లక్ష్యం వల్లనే ఈ ప్రమాదం చోటు చేసుకుందని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు, సంఘటన స్థలాన్ని ఆర్టీసీ అధికారులు పరిశీలించారు, రఘునాథపల్లి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు

## ఓటు హక్కు వినియోగించుకున్న మంత్రి తుమ్మల





ఖమ్మం/తల్లాడ మే 13 (అక్షరంన్యూస్)

ఖమ్మం నగరంలోని14 డివిజన్ గోల్లగూడెం:-ప్రాథమిక పాఠశాలలో ఓటు హక్కు వినియోగించుకున్న తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

## ఓటు హక్కు వినియోగించుకున్న మాజీ ఎమ్మెల్యే షిండే



మద్నూర్ /మే 13 (అక్షరం న్యూస్ - కామారెడ్డి )

జుక్కల్ బి.ఆర్.ఎస్. మాజీ ఎమ్మెల్యే హన్మంత్ షిండే డోన్ గావ్ గ్రామంలో ఓటు హక్కు వినియోగించుకోవడం జరిగింది. సోమవారం రోజున మాజీ ఎమ్మెల్యే షిండే తో పాటు అయన కుటుంబ సభ్యులు పోలింగ్ బూత్ లో ఓటు వేయడం జరిగింది. మాజీ ఎమ్మెల్యే షిండే మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలకు మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ అమలు చేసిన సంక్షేమ పథకాలు జహిరాబాద్ ఎంపీ అభ్యర్థి గాలి అనిల్ కుమార్ కు విజయాన్ని అందించడం జరుగుతుందని తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల్లో రాష్ట్రం లో బి. ఆర్. ఎస్. అభ్యర్థులు గట్టి పోటీని అందించి విజయాన్ని ఆదించడం జరుగుతుందని ధీమా వ్యక్తం చేశారు. మాజీ ఎమ్మెల్యే షిండే తో పాటు అయన కుమారుడు యువ నాయకుడు హరీష్ షిండే, దీపక్ షిండే, ప్రభాస్ షిండే తదితరులు ఉన్నారు.

## సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఏసీపీ రెహమాన్...





ఖమ్మం/ వైరా మే 13 (అక్షరంన్యూస్)

ఖమ్మం జిల్లా వైరా మండలంలోని పలు సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను ఏసీపీ రెహమాన్ పరిశీలించారు. వైరా మండల పరిధిలోని కోష్టాల,తాటిపూడి, గొల్లపూడి, రెబ్బవరం, గన్నవరం పాఠశాలల్లో పోలింగ్ కేంద్రాన్ని ఏసిపి రెహమాన్ పరిశీలించారు. పోలింగ్ నిర్వహణ బందోబస్తు వివరాలు తదితర అంశాలపై స్థానిక అధికారులను అడిగి తెలుసుకున్నారు. పూర్తి బందో వస్తు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తుగా భారీ బందోబస్తు ఏర్పాటు చేసాము. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగే విధంగా ప్రత్యేక కృషి చేయాలని అధికారులతో సూచించారు.

## నాగర్ కర్నూల్ లో ప్రశాంతంగా ముగిసిన ఎన్నికలు

- **66.22 శాతం పోలింగ్ నమోదు.**
- **ఓటు హక్కు వినియోగించుకున్న ఎమ్మెల్యే ఎమ్మెల్సీ లు ఎం.పీ.**



నాగర్ కర్నూల్ మే 13 (అక్షరం న్యూస్ ) నాగర్ కర్నూల్ లోక్ సభ నియోజకవర్గ లో నియోజకవర్గం పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో సోమవారం జరిగిన ఎన్నికలలో ప్రశాంతంగా ముగిశాయి 66.21శాతం ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి. ఎమ్మెల్సీ లు దామోదర్ రెడ్డి తమ ఓటు ను సొంతం గ్రామం తూడుకుర్తి లో ఓటు వేశారు. అదేవిదంగా మరో ఎమ్మెల్సీ గోరటి వెంకన్న గౌరారం లో మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి నేరళ్ళపల్లి లో ఓటు హక్కు వినియోగించు కున్నారు ఎం పి రాములు . ఓటు హక్కు వినియోగించుకున్నారు .

## తల్లి నంబూరి కమలమ్మను సన్మానించిన కూతురు ..

### మాతృ దినోత్సవం సందర్భంగా ప్రత్యేక గౌరవం..



ఖమ్మం/ తల్లాడ మే 13 (అక్షరంన్యూస్)

మాతృ దినోత్సవాన్ని సోమవారం తల్లాడలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లాడకు చెందిన నంబూరి కమలమ్మ అనే 90 సంవత్సరాల వృద్ధురాలను తన కూతురు గుర్రం కృష్ణకుమారి ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఆధునిక ప్రపంచంలో మానవీయ విలువలు తగ్గిపోతున్న నేపథ్యంలో తల్లిని సన్మానించడంతో తల్లిదండ్రుల గౌరవం మరింత పెంచిందని పలువురు అభిప్రాయపడుతున్నారు. కూతురుతోపాటు మనువళ్ళు, మనవరాల్లు తదితరులు ఆమెను సన్మానించి ప్రత్యేకంగా గౌరవించారు. ఈ కార్యక్రమంలో నంబూరి, గుర్రం కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## కాల్వ శ్రీరాంపూర్ లో ప్రశాంతంగా పోలింగ్



కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా మే 13 అక్షరం న్యూస్:మండలంలో ఓటింగ్ కేంద్రాలలో సోమవారం ప్రశాంతంగా ఓటింగ్ ప్రారంభమైంది ఉదయం 7 గంటల నుంచే ఓటు హక్కును వినిగించుకోవడానికి పోలింగ్ కేంద్రాల వద్ద పలువురు ఓటర్లు క్యూలైన్లలో బారులు తీశారు. పోలింగ్ కేంద్రాల వద్ద పోలింగ్ అధికార సిబ్బంది అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ బందోబస్తు విధులు నిర్వహించారు

## ఓటు హక్కు వినియోగించుకున్న ఎమ్మెల్యే కుటుంబం



పెద్దపల్లి టౌన్ మే 13 అక్షరం న్యూస్

పార్లమెంట్ పోలింగ్ సందర్భంగా పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు స్వగ్రామమైన శివపల్లి గ్రామంలో కుటుంబ సమేతంగా ఓటు హక్కును వినియోగించుకున్నారు అనంతరం ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ పెద్దపల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి మంచి మెజారిటీ వస్తుందని అలాగే పార్లమెంట్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ భారీ మెజారిటీతో విజయం సాధించబోతున్నారని అన్నారుఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంత వాతావరణంలో పార్లమెంట్ ఎన్నికలు







ఓటు హక్కు వినియోగించుకున్న రాజకీయ నాయకులు

రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /మే -13(అక్షరం న్యూస్ ) 2024 పార్లమెంట్ 4 విడత ఎన్నికల్లో ఓటర్లు, రాజకీయ నాయకులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఉదయం 7 గంటల నుంచే ఓటర్లు బూతులకు క్యూ కట్టారు. ఎండ కారణంగా.. ఉదయం పూట ఓటర్లు పెద్ద ఎత్తున పోలింగ్ బూతుల్లో తమ ఓటు హక్కును వినియోగించుకోగా.. మధ్యాహ్నం సమయంలో కొంత సన్నగిల్లింది. కాగా.. పోలింగ్ ముగిసే చివరి గంటల్లో ఒక్కసారిగా పోలింగ్ శాతం పెరిగింది. దీంతో.. పెద్ద ఎత్తున ఓటర్లు క్యూ లైన్లలో బారులు తీరారు ముస్తాబాద్ ఎంపీపీ జనగామ శరత్ రావు తన స్వగ్రామం ఐనా మద్దికుంట లో. కాంగ్రెస్ జిల్లా ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి నామపూర్ గ్రామం లో, జడ్పీటీసీ గుండం నర్సయ్య అవునూర్ గ్రామం లో కాంగ్రెస్ ఎన్నికల కో ఇంచార్జ్ కనమేని చక్రాదర్ రెడ్డి ముస్తాబాద్ మండల కేంద్రం లో సెస్ డైరెక్టర్ సంధుపట్ల అంజిరెడ్డి మొఱ్ఱయి పల్లి గ్రామం లో, బీజేపీ మండల అధ్యక్షులు మేరుగు అంజగౌడ్ నామపూర్ గ్రామంలో. కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు గజ్జెల రాజు ముస్తాబాద్ లో ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎలాంటి అవాంఛనీయ పోలీసులు ఏర్పాటు చేయడంతో ఓడిదోడుకులు లేకుండా పార్లమెంటు ఎన్నికలు ముగిసాయి.

# రాజేంద్రనగర్ లో 54.13 శాతం పోలింగ్




**నియోజకవర్గంలో ప్రశాంతంగా ముగిసిన ఎన్నికలు**

రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / మే 13 / అక్షరం న్యూస్ : పార్లమెంటు ఎన్నికలు రాజేంద్రనగర్ నియోజకవర్గం లో ప్రశాంతంగా జరిగాయి. ఉదయం 7 గంటలకు ప్రారంభమైన పోలింగ్ సాయంత్రం 6 గంటల వరకు కొనసాగింది. రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని గండిపేట్, రాజేంద్రనగర్, శంషాబాద్ మండలాల పరిధిలోని మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీలలో ఓటింగ్ కొనసాగింది. ఉదయం నుంచే ఓటర్లు ఓటు వేసేందుకు పోలింగ్ బూత్‌లకు తరలివచ్చారు. సాయంత్రం 6 గంటల తరువాత కూడా ఓటర్లు క్యూలైన్లలో ఉండటంతో పోలింగ్ పూర్తి కావడానికి ఆలస్యమైంది. మొత్తం నియోజకవర్గంలో 54.13 శాతంగా ఓటింగ్ జరిగిందని అధికారులు తెలిపారు. నియోజకవర్గంలో ఓటు వేసేందుకు ప్రముఖులు తరలివచ్చారు. ఎంఐఎం పార్టీ అధినేత, హైదరాబాద్ పార్లమెంటు నియోజకవర్గం పార్టీ అభ్యర్థి అసదుద్దీన్ ఓవైసీ, రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, నియోజకవర్గ బిజెపి అసెంబ్లీ ఎమ్మెల్యే అభ్యర్థి తోకల శ్రీనివాస్ రెడ్డిలు ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ మేరకు పోలింగ్‌పై రిటర్నింగ్ అధికారి, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక కమాండ్ కంట్రోల్ రూమ్ నుంచి పర్యవేక్షించారు. ఈ మేరకు పోలీసులు భారీ బందోబస్తును ఏర్పాటు చేసి ఎలాంటి అవాంతరాలు రాకుండా చర్యలు తీసుకున్నారు.

## ఓటు వేయడం అంటే అవినీతిని ప్రశ్నించి, దమ్ముతో పని చేయించు కునే హక్కును పొందడం - డాక్టర్ అనితా రెడ్డి



హన్మకొండ జిల్లా /బాల సముద్రం /అక్షరం న్యూస్ : ప్రశ్నించి పని చేయించుకొనే హక్కు కావాలంటే ఓటు వేయాలి అందుకే బాద్యత గా నేను ఓటు వేసాను అని ది. నేషనల్ కన్జుమర్ రైట్స్ కమిషన్ నేషనల్ జాయింట్ సెక్రటరీ డాక్టర్ అనితా రెడ్డి అన్నారు. రాజ్యాంగం మనకు కల్పించిన ఓటు హక్కును తప్పక వినియోగించుకోవాలి, అది మన బాధ్యత అని అన్నారు. గెలిచిన అభ్యర్థి పనిచేయక పోయనా అవినీతి బాట పట్టినా నిలదీసి ప్రశ్నించే దమ్ము ఆయుధం మనం వేసిన ఓటేనని అన్నారు. ఓటు వేసే సమయం లేదనుకున్న వారు అడిగే హక్కు కోల్పోయి నట్లేనని ప్రజాస్వామ్యం లో ఓటు హక్కు ప్రతీ పౌరిడి భాద్యత. భావితరాలను దిశనిర్దేశం, దేశ అభివృద్ధికి, ఉపయోగపడే సమర్ధత గల నాయకున్ని ఎన్నుకునే సమయాన్ని వినియోగించు కోవాలి. కానీ కనీసం కొన్ని ప్రాంతాలలో 50 శాతం కూడా ఓటు వేయక పోవడం చాలా బాదాకరం అన్నారు. ఈ సందర్భంగా బాధ్యత గా ఓటు వేసిన వారికి డాక్టర్ అనితా రెడ్డి తన అభినందనలు తెలిపారు.

## ఓటు హక్కును వినియోగించుకున్న కార్పొరేటర్ పద్మావతి పాపయ్య యాదవ్ దంపతులు



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / మే 13 / అక్షరం న్యూస్ : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికల్లో ఓటు హక్కును కార్పొరేటర్ పద్మావతి పాపయ్య యాదవ్ దంపతులు వినియోగించుకున్నారు.

## పోలింగ్ కేంద్రాల వద్ద బీజేపీ నాయకులను కలిసిన అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి సోదరి గౌతమిరెడ్డి



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / మే 13 / అక్షరం న్యూస్ : మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని పోలింగ్ టేబుల్ కేంద్రాల వద్దకు వచ్చి బిజెపి కార్యకర్తలను బిజెపి ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి సోదరి గౌతమిరెడ్డి కలిశారు.

## ఓటు హక్కును వినియోగించుకున్న నటుడు శివ బాలాజీ



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / మే 13 / అక్షరం న్యూస్ : మణికొండ మున్సిపాలిటీ కేపీఆర్ కాలనీ శ్రీ చైతన్య స్కూల్‌లో సినీ నటుడు, బిగ్ బాస్ 1 విన్నర్ శివ బాలాజీ, ఆయన సతీమణి మధుమితతో కలిసి ఓటు హక్కును వినియోగించుకున్నారు.

## కోకాపేట్‌లో ఓటు హక్కును వినియోగించుకున్న ముంగి జైపాల్‌రెడ్డి



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / మే 13 / అక్షరం న్యూస్ : కోకాపేట్ గ్రామంలోని ప్రభుత్వ స్కూల్లో పిసిసి అధికార ప్రతినిధి ముంగి జైపాల్ రెడ్డి ఓటు హక్కును వినియోగించుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్య దేశంలో ప్రజాస్వామ్యం, ప్రజల హక్కులు కాపాడాలంటే ఓటు హక్కు వినియోగించుకోవడం మనందరి బాధ్యత అని అన్నారు.

## ఓటు హక్కును వినియోగించుకున్న రాజేంద్రనగర్ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి తోకల శ్రీనివాస్‌రెడ్డి



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / మే 13 / అక్షరం న్యూస్ : పార్లమెంట్ లోక్ సభ ఎన్నికల సందర్భంగా రాజేంద్ర నగర్ నియోజకవర్గం బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి తోకల శ్రీనివాస్ రెడ్డి మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని మైలార్ దేవ్ పల్లిలో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు.

## ఓటు హక్కును వినియోగించుకున్న మిమిక్రీ ఆర్టిస్ట్ కమెడియన్ శివారెడ్డి




రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / మే 13 / అక్షరం న్యూస్ : మిమిక్రీ ఆర్టిస్ట్ కమెడియన్ శివారెడ్డి మణికొండ మున్సిపాలిటీ గవర్నమెంట్ స్కూల్లో ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మీ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు.

## మణికొండలో ఓటు వేసిన రామకృష్ణారెడ్డి




రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / మే 13 / అక్షరం న్యూస్ : మణికొండ మున్సిపాలిటీలో బీఆర్ ఎస్ పార్టీ ఫ్లోర్ లీడర్ రామకృష్ణా రెడ్డి ఓటు వేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఓటు హక్కును అందరూ వినియోగించుకోవాలని సూచించారు. ఆయన తోపాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

# పిరయాడిక్ డ్రామాలకు పెరుగుతున్న ఆదరణ

**ఆ తరహా కథలతోముందుకు వస్తున్న హీరోలు**

మే 13 (అక్షరం న్యూస్ )

కొత్తదనం పంచే క్రమంలో మన కథానాయకులు పిరయాడిక్ సినిమాలకు ప్రాధాన్యం ఇస్తున్నారు. గత కాలానికి తీసుకెళ్లి వినోదాలను అందించే ప్రయత్నం చేస్తున్నారు. ఇప్పుడీ తరహా పీరియాడిక్ కథల జోరు తెలుగులో మరింత ఊపందుకుంది. పలువురు అగ్రతారలతో పాటు కుర్రహీరోలు ఈ కథలతోనే సినీ ప్రియుల్ని మురిపించేందుకు సమాయత్తమవుతున్నారు. ఈతరం ప్రేక్షకులు ఇలాంటి సినిమాలపై ఎక్కువ ఆసక్తి కనబరుస్తుండటంతో.. వారి అభిరుచుల్ని దృష్టిలో పెట్టుకునే ఆ తరహా కథలతో ప్రయాణించేందుకు ఆసక్తి చూపిస్తున్నారు.'బాహుబలి', 'ఆదిపురుష్' చిత్రాల కోసం చరిత్ర పుటలు తిరగేశారు కథానాయకుడు ప్రభాస్. ఇప్పుడాయన 'కల్కి 2898ఎ.డి' కోసం తీసుకెళ్లేందుకు సిద్ధమవుతున్నారు. దీని తర్వాత ఆయన చేయనున్న సినిమాల్లో హను రాఘవపూడి చిత్రం ఒకటుంది. ఇప్పుడీ చిత్రం కోసం మరోసారి గతంలోకి ప్రయాణించనున్నారు ప్రభాస్. ఇది చారిత్రక అంశాలతో నిండిన ఫిక్షనల్ పీరియాడిక్ లవ్-యాక్షన్ డ్రామాగా ఉండనున్నట్లు హను ఇప్పటికే స్పష్టత ఇచ్చారు. 'ఆర్ఆర్ఆర్' సినిమాతో అంతర్జాతీయ స్థాయిలో ఆదరణ దక్కించుకున్నారు కథానాయకుడు రామ్‌చరణ్. ఆయన త్వరలో బుచ్చిబాబు సాన దర్శకత్వంలో ఓ చిత్రం చేయనున్న సంగతి తెలిసిందే. ఇదీ పీరియాడిక్ టచ్‌తో ఉన్న స్పోర్ట్స్ డ్రామాగానే ఉండనున్నట్లు సమాచారం. పూర్తిగా ఉత్తరాంధ్ర నేపథ్యంలో సాగే ఈ సినిమా రా, రస్టిక్‌గా ఉండనున్నట్లు చిత్రబృందం ఇప్పటికే ప్రకటించింది. ఇటీవల కాలంలో నాని నుంచి వచ్చిన విజయవంతమైన చిత్రాల్లో 'దసరా' ఒకటి. శ్రీకాంత్ ఓదెల




తెరకెక్కించిన ఈ పీరియాడిక్ యాక్షన్ డ్రామా బాక్సాఫీస్ ముందు భారీ వసూళ్లు కొల్లగొట్టింది. ఇప్పుడిదే కలయికలో మరో సినిమా రానుంది. ఇది నానికి 33వ చిత్రం. ఇదీ ఓ విభిన్నమైన పీరియాడిక్ యాక్షన్ కథాంశంతోనే ముస్తాబు కానుంది. దీంట్లో నాని ప్రజా నాయకుడి పాత్రలో కనిపించ నున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. విజయ్ దేవరకొండ ప్రస్తుతం గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో ఓ స్పై థ్రిల్లర్ సినిమా చేస్తున్న సంగతి తెలిసిందే. దీని తర్వాత ఆయన చేయనున్న సినిమాల్లో దర్శకుడు రాహుల్ సంకృత్యాన్ ప్రాజెక్ట్ ఒకటుంది. 1854 నుంచి 1978 మధ్య కాలంలో జరిగిన యథార్థ చారిత్రక సంఘటనల ఆధారంగా రూపొందుతున్న పాన్ ఇండియా చిత్రమిది. రాయలసీమ నేపథ్యంలో సాగే ఈ సినిమాలో విజయ్ ఓ వీరుడిగా కనిపించనున్నారు. 'విరూపాక్ష', 'బ్రో' సినిమాలతో వరుస విజయాలందుకుని జోరు మీదున్నారు సాయిదుర్గా తేజ్. ఇప్పుడాయన రాకేశ్ అనే కొత్త దర్శకుడితో ఓ చిత్రం చేసేందుకు సమాయత్త మవుతున్నారు. ఇది 1940ల నేపథ్యంలో సాగే ఓ విభిన్నమైన కథాంశంతో రూపొందనున్నట్లు తెలిసింది. ఇక మరో మెగా హీరో వరుణ్‌తేజ్ ప్రస్తుతం చేస్తున్న 'మట్కా' కూడా పీరియాడిక్ యాక్షన్ డ్రామా చిత్రమే. గతేడాది 'ఏజెంట్'తో చేదు ఫలితాన్ని అందుకున్నారు యువ హీరో అఖిల్ అక్కినేని. ఇప్పుడాయన తదుపరి సినిమాని కొత్త దర్శకుడు అనిల్‌తో పట్టాలెక్కించేందుకు సమాయత్తమవుతున్నారు. ఇదీ ఓ ఆసక్తికరమైన పీరియాడిక్ యాక్షన్ డ్రామాగానే ముస్తాబు కానున్నట్లు తెలిసింది. ఈనెలలోనే విష్వక్ సేన్ 'గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి'తో, సుధీర్‌బాబు 'హరోం హర'తో, రాకేశ్ వర్రె 'జితేందర్ రెడ్డి'తో రాబోతున్నారు. ప్రస్తుతం ముగింపు దశ చిత్రీకరణలో ఉన్న పీరియాడిక్ సినిమాల్లో బాలకృష్ణ చిత్రం ఒకటుంది. బాబీ దర్శకత్వం వహిస్తున్న ఆ సినిమా 80ల నేపథ్యంతో ముడిపడి ఉన్న యాక్షన్ కథాంశంతోనే



తెరకెక్కుతోంది. ఇక నిఖిల్ నటిస్తున్న 'స్వయంభూ' చారిత్రక కథాంశంతో ముడిపడి ఉన్న సినిమా కాగా.. 'ది ఇండియా హౌస్' స్వాతంత్ర్యానికి పూర్వం సాగే కథతో తెరకెక్కనుంది. శర్వానంద్ హీరోగా అభిలాష్ రెడ్డి రూపొందిస్తున్న స్పోర్ట్స్ డ్రామా కూడా పీరియాడిక్ టచ్ ఉన్న చిత్రమే కావడం విశేషం. ఇలా గతంలోకి తొంగిచూసేలా చిత్రాలు తెరకెక్కుతున్నాయి.

# ఓటిటిలోకి వస్తోన్న 'విద్య వాసుల అహం'

మే 13 (అక్షరం న్యూస్ )

ఇప్పుడు మరో సినిమా ఇదే ఓటిటి ఆహా లో విడుదలకి సిద్ధం అయింది. ఈ సినిమా పేరు 'విద్య వాసుల అహం' ఇందులో కొంచెం మసాలా కూడా వున్నట్టుగా ఈ సినిమా టీజర్ చూస్తే అర్థం అవుతోంది. అహంతో కూడిన ప్రేమకథ లోని భావోద్వేగాలను, ఇగోలను చూపించడానికి రెడీ అవుతున్నారు విద్య, వాసు. ఈ సినిమా మే 17న ప్రపంచవ్యాప్తంగా ఆహా ఓటీటీ ప్లాట్‌ఫామ్ వేదికగా ప్రీమియర్ కానుంది. ఈ సినిమా కథని కథని టూకీగా చెప్పాలంటే రాహుల్ విజయ్, శివానిలు అసలు పెళ్ళంటే ఇష్టం లేని వాసు, విద్యలుగా ఇందులో కనిపిస్తారు, కానీ ఈ ఇద్దరూ పెళ్లి చేసుకోవలిసి వస్తుంది. పెళ్లయిన తరువాత ఇద్దరూ ఒకరి అభిప్రాయాలకి, ఇంకొకరు గౌరవించాలి, మాట్లాడుకోవాలి, కానీ కాని ఇద్దరూ నేనే నెగ్గాలి అని అనుకుంటే, అదే ఇగోకి పోతే, ఆ పెళ్లి జీవితంలో ప్రేమ బాధ్యతల మధ్యలో ఇగో వస్తే ఎలా ఉంటుంది అనే నేపథ్యలో కథ జరుగుతుంది. అలాంటి సమయంలో వీరిద్దరూ ఇగోతో కలిసే ఉంటారా లేదా పెళ్ళైన కొత్తలో ఉండే మూమెంట్స్ ని ఎంజాయ్ చేస్తారా అనేది తెలియాలంటే ఆహాలో మే 17 వరల్డ్ డిజిటల్ ప్రీమియర్ అయ్యే వరకు వేచి చూడాల్సిందే...ఈ సినిమాకి మహేష్ దత్త మొతూరు, లక్ష్మీ నవ్య మక్కపాటి నిర్మాతలు. మణికాంత్ గెల్లి దర్శకుడు. 'విద్య వాసుల అహం' (ఏ లాంగ్ లాంగ్ ఈగో స్టోరి) అనే టాగ్ లైన్ లో వస్తున్నా ఈ సినిమా ఆహాలో ఈ నెల 17న విడుదలవుతోంది అని చిత్ర యూనిట్ వెల్లడించింది.



## డేట్లు ఖాళీ లేవంటున్న రష్మిక

మే 13 (అక్షరం న్యూస్ )

కన్నడ సోయగం రష్మిక మందన్న తారాపథంలో దూసుకుపోతున్నది. తెలుగు, హిందీ, తమిళ భాషల్లో వరుసగా భారీ సినిమాలతో బిజీబిజీగా మారింది. మరో ఏడాది పాటు ఈ అమ్మడి డేట్స్ ఖాళీ లేవు అంటున్నారు. ప్రస్తుతం రష్మిక చేతిలో ఆరు సినిమాలున్నాయి. వీటి షూటింగ్స్ మొత్తం పూర్తి కావడానికి ఏడాదికిపైగా సమయం పడుతుందంటున్నారు. దాంతో ఈ భామ డేట్స్ కావాలంటే మరో ఏడాది పాటు ఆగాల్సిందే. ప్రస్తుతం రష్మిక మందన్న తెలుగులో పుష్ప-2, రెయిన్‌బో, గర్ల్‌ఫ్రెండ్, కుబేర చిత్రాల్లో నటిస్తున్నది. 'పుష్ప-2' చిత్రీకరణ తుదిదశకు చేరుకోగా..మిగిలిన మూడు చిత్రాలు షూటింగ్స్ జరుపుకుంటున్నాయి. ఇక బాలీవుడ్‌లో 'యానిమల్' బ్లాక్‌బస్టర్ విజయంతో ఈ సొగసరికి అవకాశాలు వెల్లువెత్తున్నాయి. 'సికిందర్' సినిమాలో సల్మాన్‌ఖాన్‌తో జోడీ కట్టబోతున్నది. విక్కీకౌశల్‌తో 'ఛావా' సినిమాలో నటిస్తున్నది. హిందీలో మరికొన్ని ఆఫర్లొచ్చినా..డేట్స్ ఖాళీలేని కారణంగా రష్మిక అంగీకరించలేదని అంటున్నారు. మొత్తంగా చూస్తే మరో ఏడాది పాటు రష్మిక మందన్న డేట్స్ దొరకడం కష్టమేనని ఫిల్మ్‌సర్కిల్స్‌లో వినిపిస్తున్నది.

## కొలిమికుంట లో ఓటు హక్కు వినియోగించుకున్న టీపీసీసీ ప్రధాన కార్యదర్శి సత్తు మల్లేష్



చొప్పదండి/ కరీంనగర్, మే 13 (అక్షరం న్యూస్ )

కరీంనగర్ జిల్లా చొప్పదండి మండలం లోని కొలిమికుంట గ్రామంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి సత్తు మల్లేష్ ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఆయనతో కాంగ్రెస్ నాయకుడు , బీసీ సంఘం అధ్యక్షుడు ఆకుల సురేష్, జిల్లా హిందూవాహిని అధ్యక్షుడు భూత్కురి సాయికిరణ్ , మల్యాల మహేందర్ లు ఓటు హక్కును వినియోగించుకున్నారు

## డాక్టర్‌ను..యాక్టర్‌ను కావాలనుకున్నవే: శ్రీలీల



మే 13 (అక్షరం న్యూస్ )

సినీ తారల్లో ఇదివరకు చాలామంది డాక్టర్ కాబోయి యాక్టర్ అయ్యానని చెప్పేవాళ్లు. నవతరం కథానాయిక శ్రీలీల మాత్రం డాక్టర్, యాక్టర్ ఈ రెండు వృత్తుల్నీ నాకు నేనుగానే ఎంచుకున్నా అంటోంది. మా ఇంటి వాతావరణం ప్రభావమో ఏమో... పాఠశాల రోజుల్లోనే పెద్దయ్యాక వైద్యురాల్ని కావాలని నాకు నేనుగా నిర్ణయం తీసేసుకున్నా. ఆ దిశగానే నా చదువులు సాగాయి. ఇక నటన అంటారా? నాకు చిన్నప్పట్నుంచీ నాట్యంలో ఉన్న ప్రవేశం నన్ను వేదికలెక్కించింది. ఆ ప్రతిభే నటనవైపూ తీసుకొచ్చింది. ఈ రెండు వృత్తుల ప్రయాణం వేర్వేరుగా అనిపించినా... రెండు కూడా ప్రజలతో ముడిపడినవే కదా. అందుకే రెండింటిపైనా నాకు ఒకే రకమైన ప్రేమ ఉంటుందని చెప్పుకొచ్చింది శ్రీలీల. రొమాంటిక్ ప్రేమకథలన్నా, పీరియాడిక్ కథలన్నా అమితమైన ప్రేమ అని, వాటిల్లో నటించే అవకాశం వస్తే అస్సలు వదులుకోనని చెప్పింది శ్రీలీల.

## డిస్నీలో రానున్న యక్షిణి వెబ్ సీరిస్




మే 13 (అక్షరం న్యూస్ )

ఇప్పటికే డిఫరెంట్ ఇంట్రెస్టింగ్ వెబ్ సిరీస్ లతో ఓటీటీ అభిమానులకు ఫేవరేట్ గా మారింది డిస్నీ ప్లస్ హాట్ స్టార్. ఈ డిజిటల్ ప్లాట్ ఫామ్ త్వరలో యక్షిణిఅనే మరో ఇంట్రెస్టింగ్ వెబ్ సిరీస్ ను ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతోంది. ఈ వెబ్ సిరీస్ ను బాహుబలి ప్రొడక్షన్ హౌస్ 'ఆర్కా మీడియా వర్క్స్' పై శోభు యార్లగడ్డ, ప్రసాద్ దేవినేని నిర్మిస్తున్నారు.ఈ సిరీస్‌తోవేదిక, మంచు లక్ష్మి , రాహుల్ విజయ్, అజయ్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. అర్జున ఫాల్గుణ, జోహార్, కోట బొమ్మాళి పీఎస్ వంటి సినిమాలతో దర్శకుడిగా గుర్తింపు తెచ్చుకున్న తేజ మార్ని యక్షిణి సిరీస్ ను రూపొందిస్తున్నారు.రీసెంట్ గా 'యక్షిణి' కమింగ్ సూన్ అంటూ ఈ వెబ్ సిరీస్ ఫస్ట్ లుక్ పోస్టర్ ను రిలీజ్ చేశారు. ఇప్పటి దాకా వచ్చిన సోషియో ఫాంటసీ సినిమాలు, వెబ్ సిరీస్ లకు భిన్నమైన కాన్సెప్ట్ తో 'యక్షిణి'ని రూపొందించారు. ఈ సిరీస్ కు సంబంధించిన మరిన్ని వివరాలు త్వరలో వెల్లడించనున్నారు. తెలుగు తో పాటు తమిళ, కన్నడ, మలయాళ, హిందీలో 'యక్షిణి వెబ్ సిరీస్ స్ట్రీమింగ్ కు రాబోతోంది.

## ఓటు వేసిన బీఆర్ఎస్ నాయకులు



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / మే 13 / అక్షరం న్యూస్ : నార్సింగి మున్సిపాలిటీ వట్టినాగులపల్లి బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఓటు వేసిన వారిలో బ్యాగరి విష్ణువర్ధన్, పర్వేద రాజు, శ్రీకాంత్ రెడ్డి, బక్కని సాయి, మహేందర్, రత్నయ్య, శీను, ఇతర పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఓటు హక్కును వినియోగించుకున్న మార్కండేయ నగర్ యువకులు



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / మే 13 / అక్షరం న్యూస్ : మార్కండేయ నగర్ స్థానిక యువకులు ఓటు హక్కును వినియోగించుకున్నారు.

## నార్సింగి మున్సిపాలిటిలో పోలింగ్ స్టేషన్లను సందర్శించిన కాంగ్రెస్ అభ్యర్థి రంజిత్‌రెడ్డి



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / మే 13 / అక్షరం న్యూస్ : గండిపేట్ మండల్ నార్సింగి మున్సిపల్ పరిధిలో పలు పోలింగ్ బూత్ లను కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి రంజిత్‌రెడ్డి సందర్శించారు.

## ఓటు హక్కును వినియోగించుకున్న వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే. నాయిని రాజేందర్ రెడ్డి



హన్మకొండ జిల్లా /పోచమ్మకుంట /అక్షరం న్యూస్ : వరంగల్ పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా హన్మకొండ 54 వ డివిజన్ లోని పోచమ్మకుంట ఉన్న తేజస్విని స్కూల్ లో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, కుటుంబ సభ్యులు తమ ఓటు హక్కును వినియోగిన్చుకున్నారు.

**పోలింగ్ కేంద్రాలను సందర్శించిన ఎమ్మెల్యే..**

వరంగల్ పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలోని పోలింగ్ కేంద్రాలను సందర్శించి కార్యకర్తలను కలిసి ఓటింగ్ సరళిని అడిగి తెలుసుకున్నారు.



## ఓటు హక్కును వినియోగించుకున్న బీఆర్ ఎస్ నాయకులు

రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / మే 13 / అక్షరం న్యూస్ : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ లో బిఆర్ఎస్ నాయకులు ఓటు హక్కును బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు నరేష్ కుమార్, మాజీ మేయర్ మహేందర్ గౌడ్, కార్పొరేటర్ సాగర్ గౌడ్, సుందర్ గౌడ్, శీను, ఫయాజ్ ఖాన్, సిద్దు, సాయి, రజనీకాంత్, మురళిలు వినియోగించుకున్నారు.

## ఓటు హక్కును వినియోగించుకున్న బాబుల్‌రెడ్డినగర్‌వాసులు

రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / మే 13 / అక్షరం న్యూస్ : బాబుల్ రెడ్డి నగర్ లో స్థానికులు ఓటు హక్కును వినియోగించుకున్నారు.



# తల్లాడలో ఎన్నికల ప్రక్రియను పరిశీలించిన కాంగ్రెస్ అభ్యర్థి రామ సహాయం రఘురామిరెడ్డి..

**ఖమ్మం/తల్లాడ మే 13 (అక్షరంన్యూస్):** ఖమ్మం పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా సోమవారం తల్లాడలో జరుగుతున్న పోలింగ్ ప్రక్రియను కాంగ్రెస్ పార్టీ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి రామసహాయం రఘురామిరెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా పోలింగ్ సరళిని అక్కడ ఉన్న వారిని అడిగి తెలుసుకున్నారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పువాళ్ళ దుర్గాప్రసాద్, వైరా శాసనసభ్యులు మాలోతు రామదాసు నాయక్ తో కలిసి పలు వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల సరళని పకడ్బందీగా అమలు చేయాలని సూచించారు. ఓటు వేసేందుకు వచ్చిన వారితో ఆప్యాయంగా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు గోపిశెట్టి వెంకటేశ్వర్లు, పట్టణ అధ్యక్షుడు దగ్గుల నాగిరెడ్డి, దగ్గుల రఘుపతి రెడ్డి, నాయకులు వేమిశెట్టి వెంకటేశ్వరరావు, ఉద్యమ నాయకుడు బొడ్డు వెంకటేశ్వరరావు భాస్కర్ రావు, అక్కుల హరీష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.









## ఓటు హక్కు వినియోగించుకున్న ఎంపీ బిబి పాటిల్



**మద్నూర్ / మే 13 (అక్షరం న్యూస్ - కామారెడ్డి ):** కామారెడ్డి జిల్లా జహిరాబాద్ ఎంపీ బిబి పాటిల్ తన స్వంత గ్రామం సిర్పూర్ లో ఓటు హక్కును సద్వినియోగం చేస్కోవడం జరిగింది. జహిరాబాద్ పార్లమెంట్ బీజేపీ పార్టీ ఎంపీ అభ్యర్థిగా బిబి ఎన్నికల బరిలో నిల్చోవడం జరిగింది. సోమవారం రోజున సిర్పూర్ గ్రామంలో కుటుంబ సభ్యులు గ్రామంలోని ఉన్నటువంటి ద్వేలయం లో పూజలు నిర్వహించి పోలింగ్ బూత్ వద్ద ఓటు వేయడానికి లైన్లో నిలువడం జరిగింది. కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కును వినియోగించుకోవడం జరుగుతుంది. ఎంపీ బిబి పాటిల్ మాట్లాడుతూ అన్ని వర్గాల వారి యొక్క ఆశీర్వాదం తో బీజేపీ పార్టీ అభ్యర్థిగా భారీ మెజారిటీతో గెలుపొందటం జరుగుతుందని తెలిపారు. ఎంపీ బిబి పాటిల్ తో పాటు బీజేపీ పార్టీ కార్యకర్తలు ఉన్నారు.

## ఓటు హక్కు వినియోగించుకున్న ఎమ్మెల్యే కాంతారావు



**మద్నూర్ / మే 13 (అక్షరం న్యూస్ - కామారెడ్డి ):** జుక్కల్ ఎమ్మెల్యే కాంతారావు పిట్లం కేంద్రంలో ఓటు హక్కును వినియోగించుకోవడం జరిగింది. దేవుడి దయ మూలంగా వాతావరణం కూడా చల్లగా ఉండటం తో ఓటు హక్కు కల్గిన వారు ఈ రోజు సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ కేంద్రం వెళ్లి ఓటు హక్కును ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జహిరాబాద్ సెగ్మెంట్లో ఓటర్లు కాంగ్రెస్ పార్టీకి మొగ్గు చూపి ఎంపీ అభ్యర్థి సురేష్ షేట్కార్ కు 2వ సారి ఎంపీ గా భారీ మెజార్టీతో గెల్పించడం జరుగుతుందని తెలిపారు. జుక్కల్ నియోజక వర్గంలో అన్ని గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పార్టీ బలోపేతం కొరకు కృషి చేయడం జరిగిందని తెలిపారు. జూన్ 04 న కేంద్రంతో పాటు రాష్ట్రంలో 16 ఎంపీ సీట్లు కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి అధ్యక్షణ విజయం సాధించడం జరుగుతుందని తెలిపారు. నియోజక వర్గంలోని పలు గ్రామాలలో పోలింగ్ బూత్ లను ఎమ్మెల్యే పర్యవేక్షణ వేస్తున్నారు. స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులకు ప్రోత్సాహం అందించడం జరిగింది .

# నేను చేసిన అభివృద్ధే నన్ను గెలిపిస్తుంది..

- **బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు..**
- **పోలింగ్ కేంద్రాలను సందర్శించిన నామ**
- **నేను అత్యధిక మెజార్టీతో గెలవబోతున్నా ..**
- **ఓటర్లు నా పక్షానే నిలిచారు..**
- **నాయకులకు, కార్యకర్తలకు కృతజ్ఞతలు..**
- **బీఆర్ ఎస్ పార్టీ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి నామ నాగేశ్వరరావు**



**ఖమ్మం/తల్లాడ మే 13 (అక్షరంన్యూస్):** ఖమ్మం పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ సందర్భంగా బి ఆర్ ఎస్ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి నామ నాగేశ్వరావు నియోజకవర్గ పరిధిలోని అన్ని పోలింగ్ కేంద్రాలను సందర్శించి ఓటర్లను కలిసి పోలింగ్ సరళిని పరిశీ లించారు . ఈ సందర్భంగా ఓటర్లు తన దృష్టికి తీసుకొచ్చిన సమస్యలను వెంటనే ఫోన్ లో కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించారు .వైరా మండలం తాటిపూడి పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి నప్పుడు గదిలో ఒక ట్యూబ్ లైట్ మాత్రమే ఉండడం వల్ల సరిగా కనిపించడం లేదని ఓటర్లు సమస్యను నామ దృష్టికి తీసుకురాగా నామ సత్వరమే స్పందించి కలెక్టర్ కి ఫోన్ చేసి సమస్యను వివరించి, పరిష్కరించారు .ఖమ్మం కవిత పేజీ కాలేజీ పోలింగ్ కేంద్రంలో ఓటు హక్కు వినియోగించు కున్న నామ నాగేశ్వరరావు తర్వాత పలు పోలింగ్ కేంద్రాలను సందర్శించి పోలింగ్ జరుగుతున్న తీరును ఎప్పటికప్పుడు పరిశీలించారు . ఈ సందర్భంగా ఆయన ఖమ్మం కవిత పిజి కాలేజ్ పోలింగ్ కేంద్రంతో పాటు శాంతి నగర్, ఎస్ ఆర్ బి జి ఎన్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కాలేజీ పోలింగ్ కేంద్రంతో పాటు తనికెళ్ళ ,కొణిజర్ల, వైరా, సోమవరం ,రెబ్బవరం,తాటిపూడి ,తల్లాడ ,అన్నారుగూడెం ,బోనకల్ మండలం రావినూతల, ముష్టికుంట్ల, చింతకాని మండలం నాగులవంచ తదితర పోలింగ్ కేంద్రాలను నామ నాగేశ్వరరావు సందర్శించి పోలింగ్ జరుగుతున్న తీరుతెన్నులను పరిశీలించారు .పోలింగ్ శాతాన్ని అక్కడి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు .

**నేనే గెలుస్తున్నా..**

ఈ సందర్భంగా నామా నాగేశ్వరరావు మాట్లాడుతూ పోలింగ్ జరిగిన తీరును బట్టి ఓటర్లు బీఆర్ఎస్ పక్షానే నిలిచారని అన్నారు. తాను అత్యధిక మెజార్టీతో గెలవబోతున్నట్లు నామ స్పష్టంచేశారు. ప్రతి పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి ఓటర్ల మనోభావాలు తెలుసుకున్నానని ,ఓటర్లు బీఆర్ఎస్ పార్టీ పక్షానే నిలిచి కెసిఆర్ కు అండగా ఉన్నట్లు తెలుస్తోందని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో తాను అత్యధిక మెజార్టీతో గెలవడం ఖాయమని ఆయన ఈ సందర్భంగా ధీమా వ్యక్తం చేశారు .తాను చేసిన అభివృద్ధి కార్యక్రమాలు ,సంక్షేమ కార్యక్రమాలు ,పని చేసిన తీరు ,రైతు బిడ్డ గా తనను జిల్లా ఓటర్లు ఆదరించారని భావిస్తున్నానని చెప్పారు .కెసిఆర్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి ,సంక్షేమ ఫలాలు అనుభవించిన ఖమ్మం జిల్లా ఓటర్లు తనకు ఓటు వేసి కేసీఆర్ కు అండగా నిలిచారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.తాను రెండు సార్లు గెలిచి పార్లమెంట్ కు వెళ్లి ఎంపీగా ఎంతో అభివృద్ధి చేశానని, జిల్లా సమస్యలు, రాష్ట్ర ప్రయోజనాల పైన కేంద్రాన్ని ప్రశ్నించి అనేక సమస్యలను పరిష్కరించానని చెప్పారు. రాష్ట్రానికి రావాల్సిన నిధులు ,పెండింగ్ ప్రాజెక్టులు , రైల్వే ప్రాజెక్టులు, విభజన సమస్యల పైన గళమెత్తి రాష్ట్ర ప్రయోజనాలను కాపాడానని చెప్పారు ఈ జిల్లా రైతు బిడ్డ నైన తాను నిత్యం జిల్లా ప్రజలతో ఉంటూ వారికి అండగా ఉండి వారితో మమేకమై ప్రజల కష్టసుఖాల్లో పాలు పంచుకొని అండగా ఉన్నానని చెప్పారు. గత ఎన్నికల్లో మోసపూరిత హామీలతో ప్రజల వంచించిన కాంగ్రెస్ పార్లమెంటు ఎన్నికల్లో ఘోర పరాజయం చవి చూడటం ఖాయమని తేలిపోయిందనిన నామ స్పష్టం చేశారు. తనకు ఓటు వేసిన ఖమ్మం జిల్లా ఓటర్ల అందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు నామ పేర్కొన్నారు .అలాగే తన విజయం కోసం మొదటి నుంచి చివరి వరకు రేయింబవళ్లు తనకు అండగా నిలిచి క్షేత్రస్థాయిలో ప్రజలతో మమేకమై పని చేసిన జిల్లా, మండల , గ్రామ, బూత్ స్థాయి నాయకులకు, కార్యకర్తలకు పేరుపేరునా కృతజ్ఞతలు, ధన్యవాదాలుతెలియజేస్తున్నానని నామ పేర్కొన్నారు. ఖమ్మం కవిత పేజీ కాలేజ్ పోలింగ్ కేంద్రంలో ఓటు హక్కు వినియోగించుకున్న నామ నాగేశ్వరరావు , వారి కుటుంబ సభ్యులు.. ఖమ్మం నగరం లోని ఎన్ ఎస్ టీ రోడ్డు లో ఉన్న కవిత పీజీ కళాశాల లోని పోలింగ్ బూత్ లో బీ.ఆర్.యస్ పార్టీ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్ది నామ నాగేశ్వరరావు - చిన్నమ్మ దంపతులుతో పాటు వారి కుటుంబ సభ్యులు నామ సీతయ్య, నామ రామారావు, నామ కృష్ణయ్య, నామ పృధ్వి తేజ, నామ భవ్య తేజ దంపతులు ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ కార్యక్రమంలో తల్లాడ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రెడ్డెం వీరమోహన్ రెడ్డి , పలువురు కార్యకర్తలు అభిమానులు ఆయన వెంట ఉన్నారు.














# ప్రశాంత వాతావరణంలో పోలింగ్..

# ఊపిరి పీల్చుకున్న అధికారులు

- అంతా సైలెంట్ ముగిసిన పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ
- సమస్యాత్మక ప్రాంతమైన భద్రాద్రి జిల్లాలో సాయంత్రం 4 గంటలకు పోలింగ్ నిలిపివేత
- అధికారిక సమాచారం మేరకు ఉమ్మడి జిల్లాలో సాయంత్రం 5గంటల వరకు 70.76 శాతం పోలింగ్ నమోదు
- ఎన్నికల విధుల్లో గుండెపోటుతో మరణించిన అశ్వారావుపేట అసిస్టెంట్ ప్రిసైడింగ్ ఆఫీసర్ శ్రీకృష్ణ



భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ మే.13/ అక్షరం న్యూస్: ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగియడంతో అధికారులు ఊపిరిపీల్చుకున్నారు. వాతావరణం కూల్ గా ఉండడంతో పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు బారులు తీరి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఉదయం ఏడు గంటలకే పోలింగ్ కేంద్రాలు జాతరను తలపించాయి. పోలింగ్ కేంద్రాల వద్ద పోలీసులు గట్టి భద్రత ఏర్పాటు చేశారు. చిన్న చిన్న సంఘటనల మినహా అంతా ప్రశాంతంగా పోలింగ్ ముగిసింది. అధికారిక సమాచారం మేరకు ఉమ్మడి జిల్లాలో 70.76 శాతం పోలింగ్ నమోదైంది. ఇక అశ్వారావుపేట నెహ్రూనగర్ పోలింగ్ బూత్ 165 లో అసిస్టెంట్ ప్రిసైడింగ్ ఆఫీసర్ గా విధులు నిర్వహిస్తున్న శ్రీకృష్ణ అనే ఉద్యోగికి గుండె పోటు రావడంతో హుటాహుటిన చికిత్సనిమిత్తం ఆసుపత్రికి తరలించిన సిబ్బంది , గుండెపోటు కారణంగా శ్రీకృష్ణ మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లోని కొత్తగూడెం ,అశ్వారావుపేట లోక్ సభ స్థానాల్లో సాయంత్రం 4 గంటల వరకె పోలింగ్ కు అనుమతి ఇవ్వడంతో ,4 గంటల కల్లా పోలింగ్ ని నిలిపివేశారు. ఇక లోపల లైన్లలో ఉన్న ఓటర్లను ఓటు వేసేందుకు అనుమతి ఇచ్చారు. ఇక ఖమ్మం లోక్ సభ స్థానాలైన ఖమ్మం , పాలేరు , మధిర , వైరా, సత్తుపల్లి లో సాయంత్రం 6గంటల వరకు పోలింగ్ కు అనుమతి ఉంది.

### ఓటు హక్కును వింయోగించుకున్న ప్రముఖులు






మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తన సోదరుడితో కలిసి ఖమ్మం లో ఓటు వేసారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కూడా తన ఓటు ను వినియోగించుకున్నారు. ఖమ్మం పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు తన స్వగ్రామం తిమ్మంపేటలోని 15వ నంబర్ బూత్ లో కుటుంబ సభ్యులతో కలిసి తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి రామ సహాయం రఘురాం రెడ్డి తన ఓటును వింయోగించుకున్నారు. కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు కొత్తగూడెంలో తన ఓటును వినియోగించుకున్నారు. భద్రాద్రి జిల్లా ఎన్నికల అధికారి ప్రియాంక అల తన ఓటు హక్కును నవభారత్ పోలింగ్ బూత్ లో వినియోగించుకున్నారు.

### జిల్లా ప్రజల సహాయ, సహకారాలు భాగస్వామ్యం మరువలేనిది జిల్లా కలెక్టర్ : ప్రియాంక అల






పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగియడం పట్ల జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల హర్షం వ్యక్తం చేశారు. పార్లమెంట్ ఎన్నికల షెడ్యూల్ విడుదలైన మార్చి16 నుండి, నోటిఫికేషన్ ఏప్రిల్ 18 నాటి నుంచి మే 13 పోలింగ్ ప్రక్రియ ముగిసే వరకు ఎన్నికల నిర్వహణలో జిల్లా ప్రజల సహాయ, సహకారాలు భాగస్వామ్యం మరువలేనిదని ఆమె పేర్కొన్నారు. ఎన్నికలు ప్రశాంతంగా సజావుగా నిష్పక్షపాతంగా నిర్వహించడంలో సహకరించిన ప్రతి ఒక్కరికి ఆమె అభినందనలు తెలియజేశారు. తీవ్రవాద ప్రభావిత ప్రాంతమైన మన జిల్లాలో శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహించడం ఎంతో అభినందనీయమని, ఎన్నికల నిర్వహణలో భాగస్వాములైన అధికారులకు, అనధికారులకు, జిల్లా ప్రజలకు, పాత్రికేయులకు జిల్లా కలెక్టర్ కృతజ్ఞతలు తెలియజేశారు.









# ప్రశాంతంగా ముగిసిన పార్లమెంట్ ఎన్నికలు





- సీతారాంపూర్ లో మొరాయించిన ఈవీఎం
- స్వగ్రామంలో ఓటు హక్కును వినియోగించుకున్న సిపిఐ మాజీ ఎమ్మెల్యే చాడ
- మండల కేంద్రంలో పోలింగ్ కేంద్రాన్ని సందర్శించిన బిజెపి పార్టీ అభ్యర్థి బండి

**కరీంనగర్ /చిగురుమామిడి/ మే 13 (అక్షరం న్యూస్):** చిగురుమామిడి మండలంలో సోమవారం పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతంగా ముగిసాయి. ఉదయం 7:00 గంటలకు ప్రారంభమై సాయంత్రం 6:00 గంటల వరకు పోలింగ్ ముగిసింది. పోలింగ్ కేంద్రాల వద్ద అధికారులు టెంట్లు, చలవ పందిరిలో, త్రాగునీరు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. సీతారాంపూర్ గ్రామంలో ఈవీఎం మొరాయించడం తో ఓటర్ లు గంటల తరబడి వేచి ఉండాల్సి వచ్చింది. రేకొండ గ్రామంలో సిపిఐ మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి దంపతులు వారి ఓటు హక్కును వినియోగించుకున్నారు. చిగురుమామిడి మండల కేంద్రంలో బిజెపి పార్టీ అభ్యర్థి బండి సంజయ్ పోలింగ్ కేంద్రాన్ని సందర్శించారు.

# కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సురేష్ షేట్కార్ గెలుపు ఖాయం

**మద్నూర్ /మే 13 (అక్షరం న్యూస్ – కామారెడ్డి ):** జహిరాబాద్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి సురేష్ షేట్కార్ గెలుపు ఖాయం అని మద్నూర్ మండల సీనియర్ నాయకులు తెలిపారు. సోమవారం రోజున ఎన్నికల రోజు మద్నూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దరస్వర్ సాయిలు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సంగమేశ్వర్, మాజీ ఎంపీపీ ప్రజ్ఞకుమార్, రామ్ పటేల్, మాజీ జడ్పీటీసి సాహెబ్ రావు పలు పలు గ్రామాలకు వెళ్లి స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకుల ద్వారా పోలింగ్ ఓటు శాతం, ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా పార్టీ ద్వారా సేవాలు అందించాలని కోరారు. ఉదయం నుండి సాయంత్రం వరకు మండలంలోని పలు గ్రామాలకు వెళ్లి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సురేష్ షేట్కార్ గెలుపు కొరకు ప్రోత్సాహం గ్రామ కార్యకర్తలకు భరోసా, మనో దైర్యం కల్పించడం జరిగింది.



### ఓటు వేసిన పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా దంపతులు..



**హన్మకొండ జిల్లా /పరకాల టౌన్ /అక్షరం న్యూస్ :**పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి జ్యోతి దంపతులు పార్లమెంట్ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకున్నారు.మొదటగా పరకాల పట్టణంలోని శ్రీ కుంకుమేశ్వర స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం పోలింగ్ బూతుకు వెళ్లి వేటు వేశారు.అనంతరం మీడియాతో చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ.పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలంతా బిఆర్ఎస్ వైపే ఉన్నారని,వరంగల్ అభ్యర్థి సుధీర్ కుమార్ గెలుపు ఖాయం,రాష్ట్రంలో అత్యధిక స్థానాల్లో బిఆర్ఎస్ అభ్యర్థులు గెలవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశాడు.

### ఓటు హక్కును వినియోగించుకున్న జడ్పీ ఫ్లోర్ లీడర్,కాంగ్రెస్ నాయకులు



**కరీంనగర్ /చిగురుమామిడి/ మే/ 13(అక్షరం న్యూస్):** చిగురుమామి డి మండల కేంద్రములో కాంగ్రెస్ పార్టీ జడ్పీ ఫ్లోర్ లీడర్ గీకురు రవీందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి చిటుమల్ల రవీందర్, నాయకులు పన్యాల శ్యామ్ సుందర్ రెడ్డి పార్లమెంటు ఎన్నికలలో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశములో ఇండియా కూటమి అధికారములోకి వస్తుందనే ఆశాభావం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు దూలమిట్ట నరసింహారెడ్డి, దోమ శ్రీనివాస రెడ్డి, పోటు మల్లా రెడ్డి, పెసరి శ్రీనివాస్ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జిల్లాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609